జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP   సంపుటి : 1   సంచిక: 109   శుక్రవారం 12 సెప్టెంబరు – 2025   పేజీలు : 8   వెల 2 /-

Published from : Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

## తెలంగాణలో కొత్త రైల్వే లైన్లు..





సెప్టెంబర్ 11(సందేశం టైమ్స్) : రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన ప్రాజెక్టులపై దక్షిణ మధ్య రైల్వే అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. వికారాబాద్– కృష్ణా కొత్త రైల్వే లైన్ పనులను వీలైనంత త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తెలంగాణ ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండాలన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేకు అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలన్న ఆలోచనను వివరించారు. అదే విధంగా రీజనల్ రింగ్ రైల్ ఆవశ్యకతను వివరించారు. శంషాబాద్ నుంచి చెన్నై వరకు బుల్లెట్ ట్రైన్ కోసం కొత్తగా రైల్వే కనెక్టివిటీ అంశాన్నీ పరిశీలించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న రైల్వే లైన్ తో పోలిస్తే కొత్త లైన్ తో దూరం కూడా తగ్గుతుంది. వీటన్నింటి పై నిర్దిష్ట ప్రణాళికలతో, కేంద్రంతో సమన్వయంతో ముందుకు వెళ్దామని సూచించారు. పెండింగ్ లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

మిగతా 2లో...

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు లైన్ క్లియర్..!!



సెప్టెంబర్ 11(సందేశం టైమ్స్) : తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు గవర్నర్ ఆమోద ముద్ర వేసారు. రిజర్వేషన్ల కోసం తాజాగా తీసుకొచ్చిన పంచాయతీ రాజ్, మున్సిపల్ చట్ట సవరణకు గవర్నర్ ఆమోదం తెలిపారు. దీంతో, తెలంగాణలో 50 శాతం రిజర్వేషన్ల క్యాప్ ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు గజెట్ జారీ కానుంది. ఇక, రిజర్వేషన్ల అంశం తేలటంతో ఇప్పుడు

మిగతా 2లో...

## తెలంగాణలో భారీ వర్షాలు..
## పలు జిల్లాలకు అలర్ట్..



హైదరాబాద్, సెప్టెంబర్ 11(సందేశం టైమ్స్) : తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఇవాళ (గురువారం) రాత్రి 7.00 నుంచి 10.00 గంటల వరకూ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో పలు జిల్లాలకు ఆరెంజ్ జారీ చేసింది.

మిగతా 2లో...



## కేటీఆర్‌కు అంతర్జాతీయ అవార్డు

సెప్టెంబర్ 11(సందేశం టైమ్స్) : తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ నాయకుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు కు అంతర్జాతీయ స్థాయిలో గౌరవప్రదమైన "గ్రీన్ లీడర్‌షిప్ అవార్డు 2025c లభించింది. పర్యావరణ పరిరక్షణ రంగంలో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అమెరికాలో జరగనున్న అవార్డు ప్రదానోత్సవం
ఈ నెల సెప్టెంబర్ 24వ తేదీన, అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ఈ అవార్డు ప్రధానోత్సవం జరుగనుంది. 9వ ఎన్‌వైసీ గ్రీన్ స్కూల్ కాన్ఫరెన్స్ వేదికగా ఈ అవార్డును కేటీఆర్‌కి అందజేయనున్నట్టు అధికారికంగా ప్రకటించారు.

## గ్రూప్ 1 తీర్పుపై టీజీపీఎస్సీ కీలక నిర్ణయం..!




సెప్టెంబర్ 11(సందేశం టైమ్స్) : తెలంగాణ గ్రూప్ 1 పరీక్ష ఫలితాల విషయంలో హైకోర్టు తాజాగా ఇచ్చిన తీర్పు సంచలనం రేపింది. ముఖ్యంగా ప్రభుత్వానికి ఇది ఇబ్బందికరంగా మారింది. గ్రూప్ 1 పరీక్ష జవాబు పత్రాల్ని తిరిగి మూల్యాంకనం చేయించాలని, కుదరకపోతే పరీక్షనే రద్దు చేసి తిరిగి నిర్వహించాలంటూ హైకోర్టు సింగిల్ బెంచ్ న్యాయమూర్తి ఇచ్చిన తీర్పు చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో ఇవాళ సమావేశమైన టీజీపీఎస్సీ కీలక నిర్ణయం తీసుకుంది.

మిగతా 2లో...

## భారీ వర్షాలు.. సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 11(సందేశం టైమ్స్) : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నగరంలో పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తు చర్యల్లో భాగంగా పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు.

మిగతా 2లో...




## మేం పార్టీ మారలేదు..
## స్పీకర్‌ను కలిసిన ఫిరాయింపు ఎమ్మెల్యేలు



సెప్టెంబర్ 11(సందేశం టైమ్స్) :బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన 8 మంది ఎమ్మెల్యేలు ఇవాళ స్పీకర్‌ను కలిసి కౌంటర్ దాఖలు చేశారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్, కాలే యాదయ్య, గూడెం మహిపాల్ రెడ్డి, అరికెపూడి గాంధీ వంటి ఎమ్మెల్యేలు తాము బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయలేదని, కాంగ్రెస్‌లో చేరలేదని స్పష్టం చేశారు. ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

## బీసీ రిజర్వేషన్ల బిల్లుపై గందరగోళం..
## స్పందించిన రాజ్‌భవన్..




సెప్టెంబర్ 11(సందేశం టైమ్స్) : తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లు అమోదం లభించిందంటూ వార్తలు వెలువడ్డాయి.. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వార్తపై రాజ్‌భవన్ అధికారులు స్పందించారు. ఈ వార్త అవాస్తమని గవర్నర్ బంగ్లా అధికారులు తెలిపారు. తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లు ఇంకా పెండింగ్‌లోనే ఉందని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుపై గవర్నర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. అయితే కొన్ని గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీల్లో విలీనం చేస్తూ.. జారీ చేసిన మెమోతో ఈ గందరగోళం నెలకొందని వివరించారు. ఇదిలావుంటే, తెలంగాణలో 42శాతం బీసీ రిజర్వేషన్లకు రాష్ట్ర గవర్నర్ లైన్ క్లియర్ అయ్యిందని.. సోషల్ మీడియాలో ప్రచారం అయ్యింది. పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణకు గవర్నర్ ఆమోదం తెలిపినట్లు, 50 శాతం రిజర్వేషన్ల క్యాప్ ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంటున్నట్లు వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ మేరకు స్పందించిన రాజ్‌భవన్ అధికారులు ఇదంతా అవాస్తవమని తేల్చి చెప్పారు.

## గొర్రెల స్కామ్‌లో ఈడీ నోటీసులు..



హైదరాబాద్: సెప్టెంబర్ 11(సందేశం టైమ్స్) : గొర్రెల స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దూకుడు పెంచింది. ఈ కేసు విచారణకు రావాలంటూ తాజాగా బాధితులకు ఈడీ నోటీసులు ఇచ్చింది. ఈనెల 15న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరవ్వాలని నోటీసుల్లో ఆదేశించింది. కాగా, గొర్రెల స్కామ్ కేసులో ఇప్పటికే ఏసీబీ దర్యాప్తు కొనసాగుతోంది.

మిగతా 2లో...

## ఫిరాయింపు సంస్కృతికి పితామహుడు కేసీఆర్: సీతక్క

2 లో



# తెలంగాణలో కొత్త రైల్వే లైన్లు..

అవసరమైన నిధులను సమకూర్చటంతో పాటు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టుల అలైన్ మెంట్లు ఉండాలని దూరాభారం తగ్గించి, అంచనా ఖర్చును కూడా తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సదుపాయాలు అందించటంతో పాటు కొత్తగా వేసే రైలు మార్గాలన్నీ ఆయా ప్రాంతాల సర్వతోముఖాభి వృద్ధికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రధానంగా పర్యాటక కేంద్రాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విదేశాల తరహాలో రైలు, రోడ్డు, పోర్ట్ కనెక్టివిటీని అధునాతనంగా అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, కొత్తగా ప్రతిపాదనలో ఉన్న ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో దక్షిణ మధ్య రైల్వే అధికారులతో పాటు, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

# కేటీఆర్‌కు అంతర్జాతీయ అవార్డు

ఈ కార్యక్రమం పర్యావరణ విషయాల్లో చురుకైన నాయకుల కృషిని గౌరవించేందుకు అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన వేడుకగా నిలుస్తోంది.కేటీఆర్ పర్యావరణ అంశాల్లో చూపిన చొరవ మంత్రి హోదాలో ఉన్న సమయంలో హరిత తెలంగాణ, పాటించదగిన పర్యావరణ విధానాలు, హరిత హైదరాబాదు, ప్లాంటేషన్ డ్రైవ్స్, తదితర కార్యక్రమాల్లో కేటీఆర్ క్రియాశీలంగా పాల్గొనడం, పాలసీల రూపకల్పనలో కీలక భూమిక పోషించడం ఈ అవార్డుకు అర్హత కలిగించాయి. ఆయన నాయకత్వంలో పర్యావరణ పరిరక్షణకు అనేక పథకాలు ప్రారంభమయ్యాయి.వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదు, రాష్ట్రానికి కూడా పేరు ఈ అవార్డు కేవలం కేటీఆర్ వ్యక్తిగత పురస్కారంగా మాత్రమే కాకుండా, తెలంగాణలో పర్యావరణ పరిరక్షణకు జరిగిన కృషికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు లభించిన సూచనగా పరిగణించబడుతోంది. పలు రాజకీయ విశ్లేషకులు మరియు పర్యావరణ నిపుణులు ఈ అవార్డు వల్ల రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తుందన్నారు.కేటీఆర్‌కు లభించిన అవార్డు పేరు ఏమిటి?

కేటీఆర్‌కు లభించిన పురస్కారం పేరు "గ్రీన్ లీడర్‌షిప్ అవార్డు 2025". పర్యావరణ పరిరక్షణకు ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డును అందిస్తున్నారు.

ఈ అవార్డు ఎక్కడ అందజేయబోతున్నారు?ఈ అవార్డు అమెరికా, న్యూయార్క్ నగరంలో జరగనున్న 9వ %చీజ% గ్రీన్ స్కూల్ కాన్ఫరెన్స్ సందర్భంగా సెప్టెంబర్ 24, 2025న అందజేయబోతున్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు లైన్ క్లియర్..!!

స్థానిక సంస్థల ఎన్నికలకు లైన్ క్లియర్ అయింది. ఇటు ప్రభుత్వం జీవోలు సైతం జారీ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం అనేక వ్యూహాలు చేసింది. తాజాగా ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి పంచాయితీ రాజ్, మున్సిపల్ చట్ట సవరణ బిల్లును తీసుకొచ్చారు. ఈ బిల్లు ఆమోదం కోసం గవర్నర్ వద్దకు పంపారు. గవర్నర్ నిర్ణయం ఎలా ఉంటుందనే ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ సమయంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోద ముద్ర వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం ఇప్పుడు రేవంత్ సర్కార్ కు బిగ్ రిలీఫ్ గా కనిపిస్తోంది. దీని ఆమోదం ద్వారా ఇక.. తాజా రిజర్వేషన్ల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల దిశగా కసరత్తు ప్రారంభం కానుంది.

# తెలంగాణలో భారీ వర్షాలు..
## పలు జిల్లాలకు అలర్ట్..

ఆదిలాబాద్, హన్మకొండ, జగిత్యాల, జనగాం, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, నిర్మల్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో తదుపరి 2 నుంచి 3 గంటల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ సందర్భంగా గంటకు 40 కిలోమీటర్ల కంటే తక్కువ గాలులు వీస్తాయని హెచ్చరించింది. అలాగే ఉరుములతో కూడిన తేలికపాటి వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అయితే ఒకటి రెండు చోట్ల.. మోస్తరు వర్షం కురిసే అవకాశమని తెలిపింది. భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మహబూబాబాద్, మహబూబ్ నగర్, మంచిర్యాల, ములుగు, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, వరంగల్ జిల్లాల్లో తదుపరి 2 నుంచి 3 గంటల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది.

# ఫిరాయింపు సంస్కృతికి పితామహుడు కేసీఆర్:
# సీతక్క

నూతన రాష్ట్రంలో ఫిరాయింపు రాజకీయాలకు ఆజ్యం పోసిందే కేసీఆర్ అని మంత్రి సీతక్క మండిపడ్డారు. ఫిరాయింపు సంస్కృతికి పితామహుడు కేసీఆర్ అని ఎద్దేవా చేశారు. 'పరాయి పార్టీల్లో గెలిచిన తలసాని, సబితా ఇంద్రారెడ్డిని మంత్రులుగా ప్రమాణం చేయించిన చరిత్ర బీఆర్ఎస్‌ది. నాడు పార్టీలు మారిన ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించారా? నాడు రాజ్యాంగాన్ని ఉల్లఘించిన మీకు రాజ్యాంగ ధర్మాసనాన్ని ఆశ్రయించే నైతిక హక్కు లేదు' అని విమర్శించారు.

# 69వ SGF సంగారెడ్డి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ (సంగారెడ్డి): నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని తహసిల్దార్ మైదానంలో ఈరోజు 69వ విద్యా క్రీడల సమాఖ్య సంగారెడ్డి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు మరియు జట్ల ఎంపిక పోటీలను ఘనంగా ప్రారంభించారు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.**



సందేశం టైమ్స్, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 11 సెప్టెంబర్, 2025: ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యా క్రీడల సమాఖ్య పోటీలను తమ నియోజకవర్గంలో నిర్వహించే అవకాశం కల్పించిన జిల్లా విద్యాధికారి గారికి మరియు నిర్వహణ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.మొదట జహీరాబాద్ మరియు పటాన్‌చెరు నియోజకవర్గాలు ఈ పోటీలు నిర్వహించేందుకు ముందుకు వచ్చాయని, తాను మాత్రం నారాయణఖేడ్‌లోనే పోటీలు జరగాలని జిల్లా విద్యాధికారిని నేరుగా కోరానని, అవసరమైన అన్ని సౌకర్యాలు స్వయంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చానని తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించి, పోటీలను నారాయణఖేడ్‌లోనే నిర్వహించడానికి అంగీకరించారని చెప్పారు.ఈ పోటీల్లో జిల్లాకు చెందిన మొత్తం 28 మండలాల్లో 27 మండలాల జట్లు ఇప్పటికే పాల్గొన్నాయని, మిగిలిన ఒక మండలం కూడా త్వరలో పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు.భవిష్యత్తులో నారాయణఖేడ్ నియోజకవర్గానికి అంతర్ముఖ మరియు బహిరంగ క్రీడా మైదానం (ఇండోర్ - అవుట్‌డోర్ స్టేడియం) మంజూరు కావడానికి తుది దశలో ఉందని, త్వరలోనే నిర్మాణం ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.వర్షం కురుస్తున్నా కూడా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నందుకు వారిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం ఆయన విద్యార్థులతో పరిచయ కార్యక్రమంలో పాల్గొని, వాలీబాల్ పోటీలను అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి శ్రీనివాస్, జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన శారీరక విద్యా ఉపాధ్యాయులు, వినోద్ పాటిల్ (జహీరాబాద్ పార్లమెంటు మాజీ యువ కాంగ్రెస్ అధ్యక్షులు), తాహెర్ అలీ (మండల కాంగ్రెస్ అధ్యక్షులు), రమేష్ చౌహాన్, అశోక్ రెడ్డి (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్), శంకర్ ముదిరాజ్, షారూఖ్, పవన్, కిషన్ నాయక్, వెంకట్ నాయక్, జైపాల్ (మాజీ ఉప సర్పంచ్) తదితర నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# భారీ వర్షాలు.. సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, ట్రాఫిక్, పోలీసు అధికారులు సమన్వయం చేసుకుంటూ.. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వాగులపై ఉన్న లోతట్టు కాజ్‌వేలు, కల్వర్టుల పైనుంచి నీటి ప్రవాహాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువులు, కుంటలకు గండిపడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.నగరంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా.. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోకి భారీగా వదర నీరు చేరడంతో చెరువులను తలిపిస్తున్నాయి. ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారడంతో ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. హయత్‌నగర్‌లో అత్యధికంగా 9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిని వరద ముంచెత్తింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ ఆదేశాల మేరకు అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు.

# గ్రూప్ 1 తీర్పుపై టీజీపీఎస్సీ కీలక నిర్ణయం..!

తెలంగాణ గ్రూప్ 1 పరీక్షల మూల్యాంకనం విషయంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై డివిజన్ బెంచ్ ను ఆశ్రయించాలని టీజీపీఎస్సీ ఇవాళ నిర్ణయించింది. ఈ మేరకు గ్రూప్ 1 పరీక్షపై సింగిల్ బెంచ్ తీర్పును సవాల్ చేస్తూ డివిజన్ బెంచ్ లో పిటిషన్ దాఖలు చేయాలని అధికారులు నిర్ణయించారు. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రూప్ 1 జవాబు పత్రాల్ని రీవ్యాల్యుయేషన్ చేస్తే ఇబ్బందులు తప్పవని అధికారులు అభిప్రాయపడ్డారు. దీంతో డివిజన్ బెంచ్ లో ఈ వ్యవహారంపై తేల్చుకునేందుకు సిద్దమయ్యారు. మరిన్ని కనుగొనండి టెన్నిస్ బ్యాట్‌లు ఆధ్యాత్మిక పుస్తకాలు శారీరక ఫిట్‌నెస్ పరికరాలు రాజకీయ పుస్తకాలు % " గ్రూప్-1 కేసులో హైకోర్టు సంచలన తీర్పు" 2024 అక్టోబర్ లో నిర్వహించిన తెలంగాణ గ్రూప్ 1 పరీక్ష ఫలితాలను తాజాగా హైకోర్టు సింగిల్ బెంచ్ రద్దు చేసింది. మూల్యాంకన ప్రక్రియలో అక్రమాలు చోటు చేసుకున్నాయని నిర్ధారించిన హైకోర్టు బెంచ్.. సంజయ్ వర్సెస్ ఉత్తరప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కేసులో నిర్దేశించిన నిబంధనల ప్రకారం అన్ని సమాధాన పత్రాలను తిరిగి మూల్యాంకనం చేయాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ రాజేశ్వర్ రావు ధర్మాసనం పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు ఆదేశాలు ఇచ్చింది. వీటిపై ఇవాళ చర్చించిన టీజీపీఎస్సీ డివిజెన్ బెంచ్ లో అప్పీలుకు నిర్ణయించింది.

# గొర్రెల స్కామ్‌లో ఈడీ నోటీసులు..

ఏసీబీ విచారణ ఆధారంగానే ఈడీ సైతం దర్యాప్తు జరుపుతోంది.ఏపీకి చెందిన గొర్రెల కాపరులకు రూ.2 కోట్లు ఎగవేసిన బ్రోకర్లు ప్రభుత్వ పథకం నిధులు స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. వారితో అధికారులు సైతం చేతులు కలిపి కోట్ల రూపాయలు పక్కదారి పట్టించారని ఏసీబీ ఆరోపిస్తోంది. గొర్రెలు కొనకుండానే కొన్నట్టు రికార్డులు తయారీ చేశారని.. వేల కోట్ల రూపాయలు చేతులు మారాయని ఏసీబీ చెబుతోంది.ఈ కేసులో పశుసంవర్ధక శాఖకు చెందిన సీనియర్ అధికారులు ఇప్పటికే అరెస్టు కాగా.. నాటి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్డీపైనా కేసు నమోదు అయ్యింది. కాగా, తాజాగా బాధితులకు నోటీసులు ఇచ్చి విచారణకు పిలవడంతో ఈ కేసు వ్యవహారం ఉత్కంఠ రేపుతోంది.

# పీఎం కిసాన్ అందక పరేషాన్

బెజ్జూరు, సెప్టెంబరు 11 సందేశం టైమ్స్ : కేంద్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం అందించాలన్న ఉద్దేశంతో ప్రధానమంత్రి సమ్మాన్ నిధి పథకం ప్రారంభించింది. ఏడాదికి రూ.2వేల చొప్పున మూడు విడతల్లో రూ.6వేలు వారి ఖాతాల్లో జమ చేస్తోంది. 2019జనవరి 31వరకు కట్ ఆఫ్ డేట్ విధించింది. అప్ప టి నుంచి కొత్తగా భూమి కొనుగోలు చేసినా, వారస త్వంగా భూమి బదలాయింపు అయినా ఈ పథకం వర్తించదు. అప్పటి నుంచి జిల్లాలో 15 మండలాల్లో కొత్తగా పాసు పుస్తకాలు పొందినవారు, పట్టా మార్పిడి చేసుకున్న వారు మొత్తం 1,620మంది ఉన్నారు. జిల్లాలో ప్రస్తుతం 1.42లక్షల మంది పట్టా పాసు పుస్తకాలు కలిగి ఉన్నారు. నిబంధనల కారణంగా చాలా మంది ఈ పథకాన్ని పొందలేకపోయారు.

# సంపాదకీయం

## మోహన్ భగవత్ కరుణార్ద్ర నేత

ఈ రోజు సెప్టెంబరు 11... 'వసుధైవ కుటుంబకం' సూత్రంతో ప్రేరణ పొంది, సామాజిక మార్పు%-%సామరస్యం, సోదరభావ స్ఫూర్తి బలోపేతం లక్ష్యంగా తన జీవితాన్ని అంకితం చేసిన ఒక మహనీయుడి జన్మదినమిది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)తో అనుబంధంగల లక్షలాది మంది ఆయనను సగౌరవంగా.. ప్రేమాభిమానాలతో పరమ 'పూజ్య సర్‌సంఘ్‌చాలక్' అని పిలుచుకుంటారు. అవును... నేను చెబుతున్నది మోహన్ భగవత్ గురించే! ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో ఆయన 75వ జన్మదిన వేడుక నిర్వహించుకోవడం యాదృచ్ఛికం. ఈ సందర్భంగా నా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆ దైవం ఆయనకు దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను. %మోహన్ భగవత్ కుటుంబంతో నా అనుబంధం ఎంతో లోతైనది. ఆయన తండ్రి దివంగత మధుకర్ రావు భగవత్‌తో సన్నిహితంగా పనిచేసే అదృష్టం నాకు దక్కింది. ఈ అనుభవాన్ని నా రచన 'జ్యోతిపుంజ్'లో విస్తృతంగా వివరించాను. న్యాయ వ్యవస్థతో తన అనుబంధంతో పాటు, దేశ ప్రగతి కోసం ఆయన తనను తాను అంకితం చేసుకున్నారు. గుజరాత్ రాష్ట్రవ్యాప్తంగా 'ఆర్ఎస్ఎస్'ను బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషించారు. దేశ పురోగమనంపై మధుకర్ రావు తపన ఎంతటిదంటే%-% తన కుమారుడు మోహన్ రావును భారత పునరుజ్జీవనం దిశగా కృషికి పురిగొల్పింది. మధుకర్ రావు ఒక పరుసవేది కాగా, మోహన్ రావు రూపంలో మరో 'మణి'ని తీర్చిదిద్దారు.మోహన్ 1970 దశకం మధ్య భాగంలో ఆర్ఎస్ఎస్ ప్రచారక్ అయ్యారు. 'ప్రచారక్' అంటే%-% ఏదో ఒక సిద్ధాంతం ఆధారంగా సంబంధిత ప్రబోధాలను ప్రచారం చేసే బాధ్యతగా కొందరు అపార్థం చేసుకోవచ్చు. కానీ, ఆర్ఎస్ఎస్ పనితీరు గురించి తెలిసిన వారికి 'ప్రచారక్' అనేది సంస్థలో కీలక పని సంప్రదాయమనే వాస్తవం చక్కగా తెలుసు. గడచిన వంద సంవత్సరాలుగా దేశభక్తి ప్రేరణగా వేలాది యువత 'భారతదేశమే ప్రధానం' లక్ష్యంగా దాన్ని సాకారం చేసే దిశగా తమ జీవితాలను అంకితం చేశారు. ఇందుకోసం వారు ఇల్లూవాకిలీ సహా కుటుంబ బంధాలన్నిటినీ వదులుకుని దేశమాత సేవలో తరించారు.ఆయన 'ఆర్ఎస్ఎస్'లో ప్రవేశించిన తొలినాళ్ల సమయాన్ని భారత చరిత్రలో అంధకార యుగంగా అభివర్ణించవచ్చు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత క్రూర ఎమర్జెన్సీ విధించిన సమయమది. ప్రజాస్వామ్య సూత్రాలను గౌరవిస్తూ, దేశం ప్రగతి పథంలో పయనించాలని ఆకాంక్షించే ప్రతి వ్యక్తీ దీన్ని ప్రతిఘటిస్తూ ఉద్యమంలో దూకడం అత్యంత సహజం. అదే తరహాలో మోహన్ సహా అసంఖ్యాక 'ఆర్ఎస్ఎస్' స్వయంసేవకులు కూడా ఇలాగే చేశారు. మహారాష్ట్రలోని గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో... ముఖ్యంగా విదర్భలో ఆయన విస్తృతంగా పనిచేశారు. తద్వారా పేదలు, అణగారిన వర్గాల సమస్యలను ఆకళింపు చేసుకునే అవకాశం ఆయనకు లభించింది.అనంతర కాలంలో భగవత్ 'ఆర్ఎస్ఎస్'లో వివిధ బాధ్యతలు నిర్వర్తించారు. ఆయా విధుల నిర్వహణలో ఆయన అసమాన నైపుణ్యం ప్రదర్శించారు. ముఖ్యంగా 1990 దశకంలో 'అఖిల భారతీయ శారీరక్ ప్రముఖ్' అధిపతిగా మోహన్ పనిచేసిన కాలాన్ని చాలామంది స్వయంసేవకులు నేటికీ ఎంతో ప్రేమాభిమానాలతో స్మరించుకుంటుంటారు. ఆ సమయంలో ఆయన బిహార్ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో సంఘ్ నిర్మాణం కోసం అవిరళ కృషి చేశారు. జనజీవనంలోని క్షేత్రస్థాయి సమస్యలపై ఆయన అవగాహనను ఈ అనుభవాలు మరింత పెంచాయి. అటుపైన 21వ శతాబ్దారంభంలో ఆయన 'అఖిల భారతీయ ప్రచార ప్రముఖ్'గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం 2000లో 'సర్‌కార్యవాహ్' అయ్యారు. ఈ రెండు పదవుల్లోనూ తనదంటూ ప్రత్యేక పనిశైలిని ఆచరణలో పెట్టారు. అత్యంత సంక్లిష్ట పరిస్థితులను సులువుగా, కచ్చితత్వంతో నిభాయించారు. ఆ తర్వాత 2009లో 'సర్‌సంఘ్‌చాలక్'గా ఆర్ఎస్ఎస్ పగ్గాలు చేపట్టిన నాటినుంచీ అందరికీ ఉత్తేజమిచ్చే విధంగా పనిచేస్తున్నారు.ఈ పదవీ నిర్వహణ సంస్థాగత బాధ్యతను మించిన కర్తవ్యం. సంస్థ ఉద్దేశాలు, నిర్దేశాలపై స్పష్టత, భరతమాతపై అపార ప్రేమగల అసాధారణ వ్యక్తులు త్యాగం, అచంచల నిబద్ధతతో ఈ బాధ్యతలకు కొత్త నిర్వచనమిచ్చారు. మోహన్ భగవత్ ఈ గురుతర బాధ్యతను అనితర సాధ్యంగా నిర్వహించడంతోపాటు స్వీయ శక్తిసామర్థ్యాలు, మేధస్సు జోడించి కరుణార్ద్ర నాయకత్వాన్ని ఆచరణాత్మకంగా చూపారు. 'దేశమే ప్రధానం' అన్న సూత్రమే వీటన్నిటికీ ప్రేరణ!అవిచ్ఛిన్నత, అన్వయం.. మోహన్ జీ మనఃపూర్వకంగా భావించిన, తన కార్యశైలిలో ఇముడ్చుకున్న ముఖ్యమైన అంశాలపై ఆలోచిస్తే ఈ రెండూ నాకు స్ఫురిస్తాయి. మనం గర్వించే సంస్థాగత భావజాలపరంగా రాజీపడకుండా, అదే సమయంలో మారుతున్న సామాజిక అవసరాలకూ అనుగుణంగా.. సంక్లిష్టమైన అంశాల్లోనూ ఆయన సమర్థంగా సంస్థను ముందుకు నడిపారు. ఆయనకు యువతతో సహజమైన అనుబంధం ఉంది. ఎప్పుడూ పెద్ద సంఖ్యలో యువతను సంఘ్‌పరివార్‌లో భాగస్వాములను చేయడంపై దృష్టి సారించారు. ఆయనెప్పుడూ బహిరంగ చర్చల్లో పాల్గొంటూ, ప్రజలతో సంభాషిస్తూ కనిపిస్తారు. నేటి గతిశీల, డిజిటల్ ప్రపంచంలో ఇది అత్యంత ప్రయోజనకరమైన అంశం.%స్థూలంగా చెప్పాలంటే, వందేళ్ల ఆర్ఎస్ఎస్ ప్రస్థానంలో భగవత్ జీ బాధ్యతలు నిర్వర్తించిన కాలం అత్యంత విప్లవాత్మక సమయమని చెప్పక తప్పదు. యూనిఫాంలో మార్పు నుంచి శిక్షా వర్గలలో (శిక్షణ శిబిరాలు) మార్పుల వరకు.. ఆయన నేతృత్వంలో అనేక ముఖ్యమైన మార్పులు వచ్చాయి.మానవత్వం విపత్తుతో తలపడిన కోవిడ్ కాలంలో మోహన్ జీ కృషి నాకు ఎప్పటికీ గుర్తుంటుంది.

# పెద్దారెడ్డిపేటలో హృదయవిదారక ఘటన గుండెపోటుతో శివకుమార్ మృతి



పుల్కల్, సెప్టెంబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని పెద్దారెడ్డిపేట గ్రామంలో గుండెపోటు మృతి ఒక కుటుంబాన్ని విషాదంలో ముంచింది. గ్రామానికి చెందిన శివ కుమార్ (చేరాల శివ కుమార్) బుధవారం రాత్రి తన కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి భోజనం చేసిన అనంతరం ఒక్కసారిగా గుండె నొప్పి వచ్చిందని కుటుంబ సభ్యులు తెలిపారు.

తక్షణమే అతన్ని సమీపంలోని దెగర ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినా, మార్గ మధ్యలోనే శివ కుమార్ మృతి చెందినట్లు సమాచారం. శివ కుమార్ హఠాన్మరణం గ్రామంలో తీవ్ర విషాదాన్ని రేపింది. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతూ శోకసంద్రంలో మునిగిపోయారు.

# రాజీ మార్గమే రాజమార్గం: సెప్టెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి

హద్దునూర్, సెప్టెంబర్ 11: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 13, 2025 న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. ఈ లోక్ అదాలత్ కార్యక్రమం అన్ని కోర్టుల ప్రాంగణాల్లో జరిగేలా ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా పలు రాజీ పడదగిన కేసులు తక్షణ పరిష్కారానికి అవకాశం పొందనున్నాయి. ముఖ్యంగా:

1. భూ వివాదాలు
2. వాహన ప్రమాద పరిహార కేసులు
3. చిట్ఫండ్ కేసులు
4. వైవాహిక సమస్యలు
5. ఆస్తి తగాదాలు
6. ఇతర రాజీ సాధ్యమైన సివిల్ మరియు క్రిమినల్ కేసులు




కేసు సంబంధిత ఇరుపక్షాలు పరస్పర అంగీకారంతో తమ వివాదాలను త్వరితంగా పరిష్కరించుకోవచ్చు. కోర్టు తలుపులు తట్టకుండా రాజీపడే అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హద్దునూర్ పోలీస్ స్టేషన్ అధికారి ఎస్ఐ సూచించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, తమ కోర్టు కేసుల వివరాల కోసం హద్దునూర్ పోలీస్ స్టేషన్ను సంప్రదించగలరని మండల ప్రజలకు విజ్ఞప్తి చేయబడినది

# తెలుగు రాష్ట్రాల్లో మరోసారి వాన బీభత్సం - ప్రజలు అప్రమత్తంగా ఉండండి!

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి

హైదరాబాద్, సెప్టెంబర్ 11: తెలుగు రాష్ట్రాలను మరోసారి వర్షాలు ముంచెత్తనున్నాయి. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఏపీ, తెలంగాణలో రాబోయే మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

**తెలంగాణకు ఆరెంజ్ అలర్ట్:**

తెలంగాణలోని కామారెడ్డి, సంగారెడ్డి జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. గంటకు 40 కి.మీ వేగంతో గాలి వీస్తుందని, తేలికపాటి ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

**ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్:**

అదే సమయంలో ఆదిలాబాద్, జగిత్యాల, జోగులాంబ గద్వాల్, మహబూబ్ నగర్, మెదక్, నాగర్ కర్నూల్, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, ఆసిఫాబాద్, మంచిర్యాల, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో వర్ష సూచనలతో ఎల్లో అలర్ట్ ప్రకటించారు.

**హైదరాబాద్‌లో కుండపోత వర్ష సూచన:**

హైదరాబాద్‌లోనూ వర్ష బీభత్సం కొనసాగనుంది. ముఖ్యంగా బాలాపూర్, బడంగ్‌పేట్, మీర్ పేట్, బీఎన్ రెడ్డి, హస్తినాపురం, బోయిన్ పల్లి, సికింద్రాబాద్, బేగంపేట్, మల్కాజ్ గిరి, ముషీరాబాద్, ఉప్పల్, నాగోల్, గుర్రాంగూడా, కూకట్‌పల్లి ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు. ఈ ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం కూడా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

**సురక్షితంగా ఉండండి:**

వర్షాలు, పిడుగుల నేపథ్యంలో ప్రజలు అనవసరంగా బయటకు రావద్దని, ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ స్తంభాల వద్ద నివారించాలంటూ అధికారులు సూచిస్తున్నారు.



# ఇటు వాన, అటు ఎండ

## రాయలసీమ, ఉత్తర కోస్తాలో వర్షాలు
## దక్షిణ కోస్తాలో పలుచోట్ల భానుడు భగభగ
## నేడు కోస్తాలో భారీ వర్షాలు

విశాఖపట్నం/అమరావతి, సెప్టెంబర్ 11 (సందేశం టైమ్స్): రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో వర్షాలు కురవగా, మరికొన్ని ప్రాంతాల్లో ఎండ తీవ్రత కొనసాగింది. ఉత్తరకోస్తా, దక్షిణ ఒడిశా పరిసరాల్లో ఉపరితల ఆవర్తనం స్థిరంగా కొనసాగుతోంది. మరోవైపు కర్ణాటక నుంచి తమిళనాడు మీదుగా గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు ఉపరితల ద్రోణి విస్తరించింది. వీటి ప్రభావంతో బుధవారం కోస్తా, రాయలసీమల్లో అక్కడక్కడ పిడుగులు, ఉరుములు, ఈదురుగాలులతో వర్షాలు కురిశాయి. ఉదయం నుంచి రాత్రి వరకు నంద్యాల జిల్లా ముత్యాలపాడులో 7.75, ఆళ్లగడ్డలో 6.72, అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో 6.1, ఎలమంచిలిలో 6, తూర్పుగోదావరి జిల్లా పైడిమెట్లలో 4.95, అనకాపల్లి జిల్లా చోడవరంలో 4.82 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. దక్షిణ కోస్తాలో బాపట్ల నుంచి నెల్లూరు జిల్లా వరకూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది. నెల్లూరు జిల్లా కావలిలో 39.8 డిగ్రీలు, నెల్లూరులో 39.5 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. నెల్లూరులో సెప్టెంబరు నెలకు సంబంధించి ఇదే ఆల్‌టైమ్ రికార్డుగా వాతావరణ నిపుణులు చెబుతున్నారు. గురువారం ఉత్తరకోస్తాలో ఎక్కువచోట్ల, దక్షిణ కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల వర్షాలు, కోస్తాంధ్రలో అక్కడక్కడ భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

# సచివాలయ సిబ్బందికి పీ-4 బాధ్యతలు

అమరావతి, సెప్టెంబర్ 11 (సందేశం టైమ్స్): రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు పీ-4 బాధ్యతలు అప్పగించారు. ఆయా సచివాలయాల పరిధిలో ఉన్న బంగారు కుటుంబాలకు, వారిని దత్తత తీసుకునే మార్గదర్శులకు మధ్య సమన్వయకర్తలుగా వ్యవహరించనున్నారు. సచివాలయాల పరిధిలో బంగారు కుటుంబాలను క్లస్టర్లుగా విభజించి, వాటికి మ్యాపింగ్ చేశారు. బుధవారం ప్రణాళిక శాఖ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్యోగులు తమకు కేటాయించిన క్లస్టర్ల పరిధిలోని బంగారు కుటుంబాలతో సమన్వయం చేసుకుంటారు. ఒక్కో సచివాలయ ఉద్యోగికి కనీసం మూడు క్లస్టర్లు కేటాయించారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో 14,954 సచివాలయాల్లో 1,08,311 గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఉన్నారు. మొత్తం 21,56,637 బంగారు కుటుంబాలను ఎంపిక చేసి, 2,14,084 క్లస్టర్లుగా విభజించారు. ఆయా సచివాలయ ఉద్యోగులకు ఏయే క్లస్టర్లు కేటాయించారో దానికి సంబంధించిన వివరాలను కూడా ప్రణాళిక శాఖ విడుదల చేసింది. మార్గదర్శి, బంగారు కుటుంబాల మధ్య ఉద్యోగులు సమన్వయం చేస్తారు. ఈ బాధ్యతలు ఆయా ఉద్యోగుల విధుల్లో భాగంగా పేర్కొన్నారు. సిబ్బంది తమకు కేటాయించిన ఆయా కుటుంబాలను కనీసం వారానికి ఒకసారి సంప్రదించాలి. మార్గదర్శుల నుంచి అవసరమైన సహకారాన్ని బంగారు కుటుంబాలకు అందించేందుకు కృషి చేస్తారు. బంగారు కుటుంబాల సమస్యలను మార్గదర్శులకు తెలియజేయడం, అవసరమైనప్పుడు వారికి సహకరించడం చేస్తారు. బంగారు కుటుంబాలు, మార్గదర్శుల మధ్య వ్యవహారాలను జీరో పావర్టీ పీ-4 పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేస్తారు.

# రహదారులకు రూ. 500 కోట్లు



అమరావతి,సెప్టెంబర్ 11 (సందేశం టైమ్స్): రాష్ట్ర, జిల్లా ప్రధాన రహదారుల అభివృద్ధికి రూ.500 కోట్లను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేర కు ఆర్అండ్‌బీ ముఖ్యకార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఉత్తర్వులు (జీఓ-473) జారీ చేశారు. ఇవి రెగ్యులర్ బడ్జెట్‌కు అదనంగా ఇస్తోన్న నిధులు. ఇందులో రూ.200 కోట్లను రాష్ట్ర ప్రధాన రహదారులు(స్టేట్ హైవేలు), రూ.300 కోట్లను జిల్లా ప్రధాన రహదారు(ఎండీఆర్)ల విభాగానికి కేటాయించారు. ఈ నిధులతో ప్రతిపాదిత ప్రాజెక్టులను చేపట్టనున్నారు. ఈ మేరకు ఎండీఆర్ చీఫ్ ఇంజనీర్ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది.

# రూ.51.91 లక్షలు గోల్‌మాల్!



ఒంగోలు విద్య,సెప్టెంబర్ 11 (సందేశం టైమ్స్): చీమకుర్తి మండలం పల్లామల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో భారీగా అవకతవకలు, అక్రమాలు చోటుచేసుకున్నాయి. సొసైటీకి రైతులు చెల్లించిన స్వల్ప, దీర్ఘకా లిక రుణ బకాయిలు రూ.51.91 లక్షలు గోల్‌మాల్ అయ్యాయి. 166 మంది రైతుల రుణ బకాయిలు వాయిదా మీరినా వాటిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. సొసైటీలోని కొంతమంది రైతులకు రుణపరిమితికి మించి అదనంగా ఇచ్చారు. సీఈవో జి.రమణయ్య, గుమస్తా షేక్ ఇమా మ్‌లు 34మంది రైతుల నుంచి వసూలు చేసిన రూ.51.91లక్షలు స్వాహా చేశారు. ప్రతిరోజూ లావాదేవీలు ముగిసిన తర్వాత సొసైటీ అధ్యక్షుడు చివరలో సంతకం చేయాలి. అయితే అప్పటి సొసైటీ అధ్యక్షుడు నగదు పుస్తకంలో సంతకాలు చేశారు కానీ జరిగిన మోసాన్ని గుర్తించలేకపోయారు. సొసైటీ రసీదు పుస్తకాలను కూడా పరిశీలించకపోవడంతో ఈ అక్రమాల పర్వం కొనసాగింది. గల్లంతైన రూ.51.91 లక్షలకు సొసైటీ అధ్యక్షుడు, సీఈవో, గుమ స్తాలను బాధ్యులుగా గుర్తించారు. సొసైటీలో జరిగిన అవకతవకలు, అక్రమాలపై ఒంగోలు డివిజనల్ సహకారాధికారి డి.శ్రీనివాసరావును వివరణ కోరగా సొసైటీపై విచారణ నివేదిక అందిందన్నారు. గుమస్తా షేక్ ఇమామ్ ఇప్పటికే సస్పెన్షన్‌లో ఉన్నారని తెలిపారు. సీఈవోపై క్రమశిక్షణ చర్యలకు సొసైటీ కొత్త పాలక వర్గానికి డైరెక్షన్ ఇస్తున్నట్లు తెలిపారు.

# హలో.. ఐయామ్ రోడ్ డాక్టర్



సెప్టెంబర్ 11 (సందేశం టైమ్స్):రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చాలంటే ఇకపై మనుషులతో పనిలేదు. 'రోడ్ డాక్టర్' పేరిట తిరుపతి నగరపాలక సంస్థకు వచ్చిన ఓ వాహన యంత్రం నిమిషాల్లో గుంతలను పూడ్చేస్తోంది. నగరంలోని పలు రోడ్లపై ఏర్పడిన గుంతలను ఈ యంత్రం సాయంతో పూడ్చారు. ఈ యంత్రం పనితీరును కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. దీనిని సుమారు రూ1.5 కోట్లతో కొన్నామన్నారు. నూతన టెక్నాలజీతో సిద్ధం చేసిన రోడ్ల డాక్టర్ యంత్రం ద్వారా ఎప్పటికప్పుడు గుంతలను పూడ్చేందుకు అవకాశం ఉందన్నారు. సీసీ రోడ్లు, తారు రోడ్లు పూడ్చేందుకు దీనిని వినియోగిస్తారన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో కుటుంబం ఆత్మహత్యాయత్నం



కుప్పం, సెప్టెంబర్ 11 (సందేశం టైమ్స్):కుప్పం పట్టణానికి చెందిన ఓ కుటుంబం తమిళనాడు రాష్ట్రంలో జిల్లా కేంద్రమైన కృష్ణగిరి సమీపంలో వున్న కేఆర్‌బీ డ్యాంలో దూకి ఆత్మహత్యాయత్నం చేసింది. కుటుంబ సభ్యులు నలుగురిలో ఇద్దరు మృతి చెందగా, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికుల కథనం మేరకు ..... లక్ష్మణమూర్తి (50) కుటుంబం కుప్పం పట్టణం కొత్తపేట జయప్రకాశ్ రోడ్డులో నివాసముంటోంది. టీ బంకుతో జీవనం సాగిస్తున్న ఈ కుటుంబంలో లక్ష్మణమూర్తి అత్త శారదమ్మాళ్ (75), భార్య జ్యోతి (45), కుమార్తె కీర్తిక (20) సభ్యులుగా ఉన్నారు. నలుగురు సభ్యులతో కూడిన ఈ కుటుంబం ఉదయం ఇంటికి తాళం వేసి ఎవరికీ చెప్పకుండా కృష్ణగిరి వెళ్లింది. కేఆర్‌బీ డ్యాంలో చిన్న స్లూయిస్ గేటు వద్దకు వచ్చిన వీరంతా హఠాత్తుగా డ్యాంలోకి దూకారు.డ్యాం దిగువభాగంలో చేపలు పట్టుకుంటున్న జాలరులు గమనించి వారిని రక్షించేందుకు ప్రయత్నించారు. అయితే ఇద్దరు మహిళల్ని మాత్రమే రక్షించగలిగారు.లక్ష్మణమూర్తి కుటుంబం మొత్తం రిజర్వాయర్‌లో దూకి ఆత్మహత్యాయత్నం చేసిందన్న సమాచారం అక్కడి పోలీసుల ద్వారా కుప్పంలో ఉన్న వారి బంధువులకు అందింది. ఈ దుర్ఘటనలో లక్ష్మణమూర్తితోపాటు ఆయన అత్త శారదమ్మాళ్ మృతి చెందారు. ఆయన భార్య జ్యోతి, కుమార్తె కీర్తికలను మత్స్యకారులు గమనించి బయటకు తీసుకు వచ్చారు. వీరిద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని చికిత్స నిమిత్తం స్థానిక పోలీసులు కృష్ణగిరి ఆసుపత్రిలో చేర్చారు. సమాచారం అందుకున్న కృష్ణగిరి డ్యాం పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను వెలికి తీసి, పోస్టుమార్టం కోసం కృష్ణగిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కాగా కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో లక్ష్మణమూర్తి కుటుంబం ఆత్మహత్యా యత్నం చేసినట్లు చెబుతున్నారు.ఒకే కుటుంబంలో ఇద్దరు మృతి చెందడంతో బంధువర్గంతోపాటు కొత్తపేట మొత్తం శోకసంద్రమైంది. కృష్ణగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తృటిలో తప్పిన ప్రమాదం



సెప్టెంబర్ 11 (సందేశం టైమ్స్)::వల్లూరు మండలంలో తృటిలో పెను ప్రమాదం తప్పింది. పిల్లలతో వెళ్తున్న స్కూల్ బస్సు డివైడర్ ఢకొన్న సంఘటనలో 15 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం సంభవించిందని స్థానికులు పేర్కొంటున్నారు. స్థానికుల వివరాల మేరకు.. వల్లూరులోని విజ్ఞాన్ పాఠశాలకు చెందిన బస్సు సాయంత్రం విద్యార్థులతో పాఠశాల నుంచి బయలు దేరింది. బస్సులో తప్పెట్ల, చిన్న లేబాక, పుల్లారెడ్డిపేట గ్రామాలకు చెందిన విద్యార్థులు తమ ఇళ్లకు బయలు దేరారు. బస్సులో మొత్తం 45 మంది విద్యార్థులున్నారు. మండలంలోని తప్పెట్ల గ్రామీ సమీపంలో ఉన్న రైల్వేబ్రిడ్జి వద్ద రాగానే బస్సు డివైడర్‌ను ఢకొెంది. ఈ సంఘటనలో 15 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108 వాహనంలో చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. మిగిలిన వారు క్షేమంగా ప్రమాదం నుంచి బయటపడడంతో వారి తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడపడంతోనే ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు పేర్కొంటున్నారు. బస్సు డివైడర్‌ను ఢకొట్టకుండా ఉంటే అమాంతం కింద ఉన్న రైల్వే ట్రాక్‌పై పడినా లేక హైవోల్టేజీ తీగల పడినా పెను ప్రమాదమే సంభవించి ఉండేది. ప్రమాదంపై పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డిని ఫోన్‌లో సంప్రదించగా అందుబాటులోకి రాకపోవడం పలు విమర్శలకు దారి తీసింది. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని వల్లూరు ఎస్‌ఐ పెద్ద ఒబన్న పేర్కొన్నారు.నిబంధనలు పాటించని స్కూల్ యాజమాన్యం కొన్ని ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యం నిబంధనలు పాటించకపోవడం, బస్సు ఫిట్‌నెస్‌లో నిర్లక్ష్యం వహించడంతోనే ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయ ని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. డ్రైవర్లను నియమించుకునే సమయంలో వారి అలవాట్లను కూడా పరిగణంలోకి తీసుకోవాల్సి ఉంది. పోలీసు అధికారులు తమ పరిధిలో ఉన్న

ప్రయివేట్ విద్యాసంస్థల యాజమానులను, డ్రైవర్లను కౌన్సిలింగ్ ఇప్పించి భవిష్యత్తులో ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# గుడ్డు.. బ్యాడ్డు...



అనపర్తి, సెప్టెంబర్ 11 (సందేశం టైమ్స్): కోడిగుడ్లకు మంచి ధర పలకడంతో పౌల్ట్రీ రైతులు ఎంతో ఆనందపడ్డారు. అయితే ఈ సంతోషం ఎంతోకాలం నిలవలేదు. కొద్దిరోజులుగా రైతుకు దక్కే గుడ్డు ధర అంతకంతకూ దిగజారిపోతోంది. ప్రస్తుతం గుడ్డు ధర పేపర్ రేటు ప్రకారం రూ.5.45కు పడిపోయింది. ఇది కూడా రైతుకు పూర్తిగా దక్కడం లేదు. ఈ ధరలో ఏజంటు కమిషన్ రూ.0.25 పైసలు పోతుంది. అంతేగాకుండా ట్రేడర్లు నిర్ణయించిన కమింగ్ రేటు ప్రకారమే ఇప్పుడు చెల్లింపులు జరుగుతున్నాయి. దాంతో రైతు చేతికి రూ.5 మాత్ర మే దక్కుతోంది. ఈ ధర ఎంతమాత్రం గిట్టుబాటు కాదని పౌల్ట్రీ రైతులు ఆవేదన చెందుతున్నారు. వాస్తవానికి కోళ్లకు ఇటీ వల పలు రకాల తెగులు రావడంతో కోళ్ల సంఖ్య పడిపోయింది. ఉమ్మడి జిల్లాలో సుమారు 1.30 కోట్ల కోళ్లు ఉండగా, వీటి సం ఖ్య 90 లక్షల వరకు పడిపోయింది. దీంతో గుడ్ల ఉత్పత్తి గణనీయంగా తగ్గింది. రోజు కు సుమారు 1 కోటి వరకు ఉత్పత్తి అయ్యే గుడ్లు ప్రస్తుతం 65 లక్షల నుంచి 70 లక్షలకు పడిపోయాయి. మన రాష్ట్రంలోనే కా కుండా ఇతర రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి ఎదురై కోళ్లు చనిపోవడంతో గుడ్లకు గిరాకీ పెరిగి గుడ్డు ధర రూ.5.90 వరకు ఎగబా కింది. అయితే గత పది రోజులుగా గుడ్డు ధర పడిపోవడం ప్రారంభించి ప్రస్తుత ధర రూ.5.45పైసలుగా ఉంది. ఉత్పత్తి తగ్గినా గుడ్డు ధర ఆశాజనకంగా ఉందని రైతులు సంబరపడినంత సమయం కూడా లేకుండా పతనం దిశగా పయనిస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవలకాలంలో ఒడిసా సహా ఇతర రాష్ట్రాల్లో పౌల్ట్రీల సంఖ్య పెరగడంతో ట్రేడర్లు కూడా మన గోదావరి ప్రాంత ఎగుమతులపై ఆసక్తి చూపడంలేదు. ప్రస్తుతం కమింగ్ ధరకే ప్యాకేజీలు జరుగుతుండడంతో పేపర్ ధర రూ.5.45 ఉన్నప్పటికీ ఏజంటు కమిషన్ 0.25 పైసల భారం ఎలాగూ రైతుపైనే పడుతోంది. అంతేకాకుండా అక్కడి ట్రేడర్లు నిర్ణయించిన ధరనే కమింగ్ రేటుగా పరిగణించడంతో ప్రస్తుతం రైతు చేతికి రూ.5.00 మాత్రమే చేరుతోంది. ప్రస్తుతం కొత్త బ్యాచ్‌లు వేయడంతో అవి గుడ్డు పెట్టే దశకు చేరుకునేందుకు మరో నాలుగైదు నెలల సమయం పడుతుందని, అప్పటివరకు ఇదే పరిస్థితి కొనసాగితే తాము నష్టాల బారిన పడతామని రైతు లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# లారీ బీభత్సం.. ఇద్దరు గొర్రెల కాపరులు మృతి



జమ్మలమడుగు రూరల్, ఆనందపురం సెప్టెంబర్ 11 (సందేశం టైమ్స్): వైఎస్ఆర్ కడప, విశాఖ జిల్లాల్లో లారీలు బీభత్సం సృష్టించడంతో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. మూగజీవాలను తీసుకువెళ్తున్న ఇద్దరు కాపరులు, 55 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నంద్యాల జిల్లా రుద్రవరం మండలం నల్లాపల్లెకు చెందిన కృష్ణయ్యకు రెండు వందల గొర్రెలు ఉన్నాయి. నెల రోజులుగా జమ్మలమడుగు మండలం గండికోట ఆంజనేయస్వామి దేవాలయం వద్ద స్థావరాన్ని ఏర్పాటు చేసుకుని మూగజీవాలను మేపుకుంటున్నారు. గొర్రెలను ఇంటికి తరలించేందుకు నంద్యాల నుంచి జమ్మలమడుగుకు ఇద్దరు కాపరులు వచ్చారు. అర్థరాత్రి జమ్మలమడుగు-తాడిపత్రి బైపాస్ మీదుగా మూగజీవాలను తీసుకువెళ్తుండగా గుర్తుతెలియని లారీ గొర్రెలను, కాపరులను ఢకొట్టింది. కాపరి వరద వెంకటేశ్ (50) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన మరో కాపరి నరసింహులు (35)ను కర్నూలుకు తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించారు. ఈ ప్రమాదంలో 15 గొర్రెలు కూడా మరణించాయి.విశాఖ జిల్లా పెందుర్తి నుంచి ఆనందపురం వైపు వస్తున్న లారీ అదుపుతప్పి గొర్రెల మందను ఢకొట్టింది.

# గుంటూరులో కుండపోతగా వర్షం



గుంటూరు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 (సందేశం టైమ్స్): గుంటూరులో రాత్రి భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన వర్షంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. రాత్రి 9 గంటల నుంచి ప్రారంభమైన వాన 11 గంటల వరకు కొనసాగింది. కుండపోత వానతో రహదారులపై వర్షం నీరు, మురుగునీరు పారింది. పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. మూడు వంతెనల మార్గంలో రాకపోకలకు వాహనదారులు ఇబ్బంది పడ్డారు. కంకర గుంట ఆర్‌యూబిలోకి వర్షం నీరు చేరి వాహన రాకపోకలు నిలిచాయి. ప్రధాన రహదారులపై వర్షం నీరు 3 అడుగుల వరకు పారడంతో వాహనదారులు ఇళ్లకు వెళ్లడానికి ఇబ్బంది పడ్డారు. పలు ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం కలిగింది. పాదాచారులు కూడా నీళ్లలో నడిచి వెళ్లారు. కొన్ని ప్రాంతాల్లో అపార్టుమెంట్స్‌లోని సెల్లార్లలోకి నీరు చేరింది. బ్రాడీపేట, లక్ష్మీపురం, పట్టాభిపురం, మార్కెట్ సెంటర్, విద్యానగర్, అమరావతి రోడ్డులో భారీగా వాననీరు చేరింది. నగరంలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం దృష్ట్యా అధికారులు ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో ఆదేశించారు.

# కలుషిత సెలైన్ కాటేసిందా




◆ తురకపాలెంలో దాని ద్వారానే ప్రబలిన ఇన్‌ఫెక్షన్లు! ◆ జ్వర బాధితులకు తొలుత ఆర్ఎంపీ దగ్గరే చికిత్స ◆ అనంతరం రోగం ముదిరి ఆస్పత్రుల పాలై మృతి ◆ ఆర్ఎంపీ క్లినిక్‌లో భారీగా యాంటిబయాటిక్‌లు ◆ క్లినిక్‌ను సీజ్ చేసిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ◆ ఇటీవల చెన్నైలో కలుషిత సెలైన్‌తో ఇదే తరహా ఇన్‌ఫెక్షన్లు ◆ మిస్టరీ మరణాలకు ఇదే కారణం కావొచ్చనే అనుమానం

గుంటూరు మెడికల్,సెప్టెంబర్ 11 (సందేశం టైమ్స్): రాష్ట్ర వైద్య రంగానికి, అధికార యంత్రాంగానికి కంటిమీద కునుకు లేకుండా చేసిన గుంటూరు జిల్లా తురకపాలెం వరుస మరణాలకు స్థానిక ఆర్ఎంపీ చేసిన నిర్వాకమే కారణమా? కలుషిత సెలైన్ వినియోగం వల్లే భారీగా ఇన్‌ఫెక్షన్లు ప్రబలాయా? జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వర్గాలు అదే అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. తురకపాలెంలో సంభవించిన మిస్టరీ మరణాలపై లోతుగా అధ్యయనం చేస్తున్న జాతీయ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ దర్యాప్తు బృందాలు.. ఆర్ఎంపీ క్లినిక్‌ను పరిశీలించడంతో కీలక సమాచారం వెలుగుచూసింది. గ్రామంలో జ్వర బాధితులందరూ మొదట ఆ ఆర్ఎంపీ దగ్గరే చికిత్స పొందినట్టు అధికారులు గుర్తించారు. వీరికి సదరు ఆర్ఎంపీ కలుషిత సెలైన్లు ఎక్కించడంతో పాటు శక్తివంతమైన యాంటీబయాటిక్ మందులు వాడినట్లు విచారణలో తేలింది. ఆర్ఎంపీ దగ్గర చికిత్స పొందిన తర్వాతే రోగుల ఆరోగ్య పరిస్థితి మరింత క్షీణించి ఆస్పత్రుల్లో చేరినట్లు పలు బాధిత కుటుంబ సభ్యులు వైద్య నిపుణులకు తెలిపారు. బాధితుల్లో పలువురు మృతిచెందడంతో ఆర్ఎంపీ క్లినిక్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే విజయలక్ష్మి తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో పలు శక్తివంతమైన యాంటీబయాటిక్ మందులు స్వాధీనం చేసుకుని క్లినిక్‌ను సీజ్ చేశారు. దీనిపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తామని ఆమె ప్రకటించారు. ఆర్ఎంపీలు తమ పరిధికి మించి చికిత్సలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రస్తుతం ఆర్ఎంపీని అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నారు. 2023 మేలో చెన్నైలోని ఓ దంత వైద్యుడి క్లినిక్‌లోనూ ఇదే తరహాలో కలుషిత సెలైన్ ద్రావణంతో పలువురు ఇన్‌ఫెక్షన్లు బారిన పడగా.. వారిలో ఎనిమిది మంది మృతి చెందారని వైద్యులు తెలిపారు. వెల్లూరులోని క్రిస్టియన్ మెడికల్ కాలేజీ నిపుణుల బృందం చేసిన దర్యాప్తులో ఆ ఎనిమిది మంది న్యూరో మెలియోయిడోసిస్ (మెదడుకు సోకే ఇన్‌ఫెక్షన్)తో మృతిచెందినట్లు నిర్ధారించారు. పంటి నుంచి మెదడుకు ఇన్‌ఫెక్షన్ త్వరగా సోకడమే ఇందుకు కారణమని గుర్తించారు. దీంతో తురకపాలెం మరణాలకు కలుషిత సెలైన్ కారణం కావొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.తురకపాలెంలో వైద్యశిబిరాలు కొనసాగుతున్నాయి. ఢిల్లీ నుంచి వచ్చిన నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సీడీసీ) వైద్య బృందం మంగళవారం స్థానిక పరిస్థితులను పరిశీలించింది. అనంతరం ఈ బృందం గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రి, వైద్య కళాశాల మైక్రోబయాలజీ విభాగంతోపాటు తొలుత గుంటూరులో మెలియోయిడోసిస్ ఇన్‌ఫెక్షన్లను గుర్తించిన ప్రైవేటు వైద్యుడు కల్యాణ్ చక్రవర్తిని కలిసి వివరాలు సేకరించారు. ఈ బృందంలో ఎన్‌సీడీసీకి చెందిన డాక్టర్ హేమలత, ఆరోగ్య శాఖ జేడీ డాక్టర్ మల్లీశ్వరి, స్టేట్ నోడల్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

## అతిసార, విష జ్వరాలతో ఇద్దరు మహిళలు మృతి

యంత్రాంగం (ఎన్‌టిఆర్‌జిల్లా) :సెప్టెంబర్ 11 (సందేశం టైమ్స్): అతిసార, విష జ్వారాలతో ఎన్‌టిఆర్ జిల్లాలో ఇద్దరు మహిళలు మరణించారు. విజయవాడలో అతిసార ప్రబలి ఒకరు మరణించగా, సుమారు 50 మంది వరకు వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం.విరోచనాలు, వాంతులతో బాధపడుతున్న విజయవాడ న్యూ రాజరాజేశ్వరి పేటకు చెందిన శ్రీరామ నాగమణి (61) అనే మహిళ ఉదయం ప్రభుత్వాస్పత్రిలో చేరారు. చికిత్స పొందుతూ మరణించారు. అతిసార బారిన పడిన సుమారు 50 మంది వరకు విజయవాడ ప్రభుత్వాస్పత్రి, వివిధ అర్బన్ హెల్త్ సెంటర్లలో చికిత్స పొందుతున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ బుధవారం రాత్రి పరామర్శించారు. వారికి అందిస్తున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో మొత్తం 22 మంది చికిత్స పొందుతుండగా, ఇప్పటికే ఇద్దరిని డిశ్చార్జి చేసినట్లు తెలిపారు. బాధితుల ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. తాగునీరు, ఆహార నమూనాలను పరీక్షలకు పంపామని, ముందు జాగ్రత్తగా న్యూ రాజరాజేశ్వరి పేటలో కుళాయి నీటి సరఫరాను ఆపేసి ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. మహిళ మృతికి, అతిసార ఘటనకూ ఎటువంటి సంబంధంలేదన్నారు. ఆస్పత్రికి వచ్చిన కలెక్టర్ లక్ష్మీశను సిపిఎం విజయవాడ సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, విఎంసిలో సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు తదితరులు కలిసి బాధితులకు మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అతిసారతో మరణించిన శ్రీరామ నాగమణి కుటుంబాన్ని సిపిఎం నేతలు పరామర్శించారు. అలాగే నందిగామ పట్టణంలో విష జ్వరంతో సముద్రాల మహి (22) అనే మహిళ మృతిచెందారు. రెండు రోజుల క్రితం మంగళగిరి ఎయిమ్స్‌లో చేరిన ఆమె అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు.

## పాశవిక హత్య.. కూతురిని రాడ్డుతో కొట్టి చంపిన తండ్రి

విజయవాడ,సెప్టెంబర్ 11 (సందేశం టైమ్స్): మైలవరానికి చెందిన ఓ వ్యక్తికి ఇద్దరు భార్యలు. మొదటి భార్యకు ఐదుగురు కుమార్తెలు. రెండో భార్యకు ఒక కుమార్తె అతడి జీవితంలోకి రెండో భార్య వచ్చాక మొదటి భార్య ముఖం చూపించకుండా. వెళ్లిపోయింది. రెండో భార్యతో కలిసి గంజాయి విక్రయించడం అలవాటు చేసుకున్నాడు. ఇలా గంజాయి విక్రయిస్తున్న వీరిద్దరిని పోలీసులు అరెస్టు చేసి రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి పంపారు.తల్లిదండ్రులిద్దరూ జైలుకు వెళ్లడానికి ముందు నుంచి వారి 14 ఏళ్ల కుమార్తె జి.కొండూరు మండలం గుంటుముక్కలకు చెందిన యువకుడితో ప్రేమాయణం నడుపుతోంది. తల్లిదండ్రులు జైలుకు వెళ్లాక వీరి ప్రేమ ముదిరింది. తండ్రి జైలు నుంచి వచ్చాక బాలికను ప్రేమిస్తున్న వ్యక్తిపై పగను పెంచుకున్నాడు. అతడి కారణంగానే తాను జైలుకు వెళ్లాల్సి వచ్చిందనుకున్నాడు. ఈ నేపథ్యంలో కూతురు, ఆ ప్రియుడు ఒక తోటలో ఉండగా చూశాడు. అతడితో తిరగొద్దని చెప్పినా ఎందుకు వినట్లేదని కూతురుపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. తాను అతడితోనే ఉంటానని బాలిక ఎదురుచెప్పింది. ఆవేశంతో ఊగిపోయిన తండ్రి ఇనుప రాడ్డుతో బాలిక తలపై బలంగా కొట్టాడు. బాలిక అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన జరిగే సమయానికి మొదటి భార్య ఐదుగురు కుమార్తెలు ఇంట్లోనే ఉన్నారు. వారంతా తండ్రికి సహకరించారు. రక్తం కనిపించకుండా నేలను శుభ్రంగా కడిగేశాడు. రక్తపు వాసన రాకుండా బ్లీచింగ్ చల్లారు.

## ఉచిత ఉల్లి కోసం..



సెప్టెంబర్ 11 (సందేశం టైమ్స్): ఊరకే వస్తే.. ఎవరూ వదులుకోరు! అనే సామెతను నిజం చేస్తూ.. ఉచితంగా వస్తున్న ఉల్లిపాయల కోసం తాడేపల్లిగూడెంలో జనం ఎగబడ్డారు. లారీపైకి ఎక్కి... కిందపడినవి ఏరుకుని.. బస్తాలను బైకులపై పెట్టుకుని మరీ పట్టుకెళ్లారు. అసలేం జరిగిందంటే..! కర్నూలులో ఉల్లిపాయలకు ధర పడిపోయింది. వీటిని కిలో రూ. 12కు ప్రభుత్వం కొనుగోలు చేసి, రాష్ట్రంలోని మార్కెట్లకు తరలిస్తోంది. ఈ ఉల్లిని తాడేపల్లిగూడెం మార్కెట్‌కు తరలిస్తే.. నాణ్యతలేదంటూ వ్యాపారులు కొనడం మానేశారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ వాటిని మున్సిపల్ అధికారులకు అప్పగించారు. ఆ ఉల్లిని రోడ్లపక్కన పడేసేందుకు సిబ్బంది తీసుకెళ్తుంటే గమనించిన జనం.. పెదతాడేపల్లి వద్ద ఆ లారీల్లోకి ఎక్కి ఉల్లి బస్తాలు పట్టుకుపోయారు. జనం ఎక్కువగా రావడంతో ట్రాఫిక్ జామైంది.

## స్థలం కోసం తహసీల్దార్‌పై దౌర్జన్యం



బేతంచెర్ల, సెప్టెంబర్ 11 (సందేశం టైమ్స్): యాభై ఏళ్ల క్రితం స్థలాన్ని అమ్ముకొని వేరే ప్రాంతానికి వలస వెళ్లి ఇప్పుడు వచ్చి తమ స్థలం తమకే అప్పగించాలంటూ తహసీల్దార్ నాగమణిపై దౌర్జన్యం చేశారు. ఈ ఘటన పట్టణంలో చోటుచేసు కున్నది. స్థానికులు తెలిపిన వివరాలు.. రిటైర్డు ఆర్మీ ఉద్యోగి సానే శ్రీనివాసులు, ఆయన కుమార్తె పద్మ, కుటుంబ సభ్యులు గతంలో బేతంచెర్లలో నివాసం ఉండేవారు. 50 సంవత్సరాల క్రితం తమకున్న స్థలాన్ని అమ్ముకుని హైదరాబాద్‌కు వెళ్లిపోయారు. ఇప్పుడు వచ్చి తమ స్థలాన్ని తమకు సర్వే చేయించి అప్పగించాలంటూ తహసీల్దార్‌పై దౌర్జన్యం చేస్తూ తమ స్థలం అప్పగించేంత వరకు ఇక్కడి నుంచి వెళ్లమని అన్నారు. అంతలో పోలీసులు వచ్చి వారి దౌర్జన్యాన్ని నివారించే ప్రయత్నం చేశారు. పద్మ మాట్లాడుతూ పోలీసులు తహసీల్దార్‌కు దాసోహం చేస్తున్నారే తప్ప తమకు న్యాయం చేయలేదని, తమకు న్యాయం జరిగేంత వరకు ఇక్కడే ఉంటామని అన్నారు. సర్వేయర్ స్థలం సర్వే చేయించకుండా తహసీల్దార్ నాగమణి అడ్డుపడ్డారని, ఆమెపై దాడికి పాల్పడటంతో పోలీసులు జోక్యం చేసుకుని వారిని కార్యాలయం నుంచి బయటికి తీసుకువచ్చారు.

## కాఫీ తోటల్లో నిశిత పరిశీలన



అరకులోయ,సెప్టెంబర్ 11 (సందేశం టైమ్స్): బెర్రీ బోరర్ తెగులు వలన కాఫీ తోటలకు నష్టం కలుగుతున్న నేపథ్యంలో మండలంలోని తోటలను వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, విద్యార్థులు పరిశీలించారు. గన్నెల, లోతేరు, పద్మాపురం పంచాయతీల పరిధిలోని ఇరగాయి, టీడీగుడ, కందులగుడి, కెక్కోటిగుడ, ,పెదవలస, పూజారిబంద, కాగువలస, రణజల్లెడ గ్రామాల్లోని సుమారు 120 ఎకరాల్లోని కాఫీ తోటలను పరిశీలించారు. అయితే ఈ గ్రామాల్లోని తోటల్లో తెగులు లక్షణాలు కనిపించలేదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిశోధన ఉపసంచాలకులు డాక్టర్ వెంకటస్వామి, శాస్త్రవేత్తలు డాక్టర్ ఇమాన్యుల్, డాక్టర్ నరసింహమూర్తి, డాక్టర్ శివకుమార్, డాక్టర్ బాబూరావు, డాక్టర్ రంగన్న, బిందు, పవన్ కల్యాణ్‌తో పాటు ఉద్యానశాఖ సహాయకులు, కాఫీ లైజాన్ వర్కర్లు, రైతులు పాల్గొన్నారు.

## గనుల అనుమతులకు రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలు



అమరావతి,సెప్టెంబర్ 11 (సందేశం టైమ్స్): రాష్ట్రంలో గనుల లీజులకు పలు శాఖల అనుమతులు కావాలి. వాటిని సకాలంలో పొందేందుకు, పనులను సమన్వయంతో సాధించడానికి రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పా టు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర స్థా యి కమిటీలో గనుల శాఖ కార్యదర్శి, పర్యావరణ, అటవీశాఖ, పరిశ్రమలు, రెవెన్యూ శాఖ కార్యదర్శులు, కాలుష్య నియంత్రణ మండలం సభ్య కార్యదర్శి, సియా సభ్య కార్యదర్శి, ప్రధాన అటవీ సంరక్షణాధికారి(పీసీసీఎఫ్), గనుల శాఖ డైరెక్టర్, ఇంకా న్యాయ నిపుణులు, ఆయా విభాగాల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. ఇక జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీకి కలెక్టర్ చైర్మన్‌గా ఉంటారు.

# బోధన్‌లో ఐఎస్ లింకులు



నిజామాబాద్,సెప్టెంబర్ 11 (సందేశం టైమ్స్): నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో ఉగ్ర లింకులు కలకలం సృష్టించాయి. ఉగ్రసంస్థ ఐఎస్‌తో సంబంధాలు ఉన్నాయన్న కారణంతో బోధన్ పట్టణం ఆచన్‌పల్లిలోని ఆనీసా నగర్ కాలనీకి చెందిన ఓ యువకుడిని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. జూలాయిగా తిరిగే ఆ యువకుడు ఆన్‌లైన్ ద్వారా ఉగ్రసంస్థతో సంబంధాలు కలిగి ఉన్నట్లు గుర్తించారు. ఝార?ండ్ రాష్ట్రంలోని రాంచీలో అషర్ దానిష్ అనే వ్యక్తిని అరెస్టు చేయగా అతడు ఇచ్చిన సమాచారం మేరకు.. ఢిల్లీ పోలీసులు నెల రోజులుగా బోధన్‌లో నిఘా పెట్టారు. ఈ క్రమంలో యువకుడిని అదుపులోకి తీసుకొని బోధన్ కోర్టులో ప్రవేశపెట్టి ఢిల్లీకి తీసుకెళ్లినట్లు సమాచారం. అతడి నుంచి ఐఎస్ఐఎస్‌కు సంబంధించిన సమాచారాన్ని సేకరించడంతో పాటు ఓ ఎయిర్ పిస్టల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే స్థానిక పోలీసులు, ఢిల్లీ పోలీసులు ఈ విషయంలో ఎలాంటి ప్రకటన చేయలేదు. 23 సంవత్సరాల ఆ యువకుడు తల్లివద్ద ఉంటున్నట్లు తెలుస్తోంది. తండ్రితో ప్రస్తుతం ఆ కుటుంబానికి సంబంధాలు లేనట్లు సమాచారం.

# 18 మంది ఎంపీవోలకు పదోన్నతులు




హైదరాబాద్,సెప్టెంబర్ 11 (సందేశం టైమ్స్): పలు జిల్లాలకు చెందిన 18 మంది మండల పంచాయతీ అధికారుల(ఎంపీవో)కు డివిజనల్ పంచాయతీ అధికారులు(డీఎల్‌పీవో)గా రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ జి.సృజన ఓ ప్రొసీడింగ్ జారీ చేశారు. అడహక్ పద్ధతిన ఎంపీవోలకు పదోన్నతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వరంగల్, నిర్మల్, జగిత్యాల, సిద్దిపేట, మెదక్, సిరిసిల్ల, భూపాలపల్లి, ఆసిఫాబాద్, ఖమ్మం, హన్మకొండ, మంచిర్యాల జిల్లాల పరిధిలోని ఆయా డివిజన్లను డీఎల్‌పీలుగా పదోన్నతి పొందినవారికి కేటాయించినట్లు తెలిపారు

# అటవీ శాఖ సిబ్బంది ఆటవిడుపు!

%లక్ష్మీదేవిపల్లిసెప్టెంబర్ 11 (సందేశం టైమ్స్):అది అటవీశాఖ జిల్లా కార్యాలయం.. శాఖాపరంగా పనులపై వచ్చే ప్రజలకు సేవలందించాల్సినది.. కానీ దాన్ని పేకాట స్థావరంగా మార్చేశారు కొందరు ఆ శాఖ ఉద్యోగులు, సిబ్బంది. అటవీశాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో చోటు చేసుకున్న ఘటన ఇది. ఆ కార్యాలయంలోని కొందరు సిబ్బంది, ఉద్యోగులు కలిసి పేకాట ఆడుతున్న వీడియోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా కావడంతో ప్రజలు మండిపడుతున్నారు. వేలకు వేలు జీతాలు తీసుకుంటూ చట్టాన్ని రక్షించాల్సిన ఉద్యోగులే ఇలాంటి చర్యలకు పాల్పడటం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. పట్టపగలే కార్యాలయంలో పేకాట ఆడటంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏకంగా జిల్లా కార్యాలయాన్ని పేకాట అడ్డాగా మార్చినా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యమేంటని జిల్లాలో జోరుగా చర్చ సాగుతోంది. దీనిపై ఆ శాఖ ఉన్నతాధికారులను



వివరణ కోరేందుకు ప్రయత్నించినా అందుబాటులోకి రాలేదు. అయితే ఈ వ్యవహారం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టడంతో పోలీసులు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఈ ఘటనకు సంబంధించి శాఖాపరంగా ఎలాంటి చర్యలు చేపడతారో వేచి చూడాల్సిందే.

# గోవాలో భూకబ్జా కేసు..హైదరాబాద్‌లో ఈడీ సోదాలు




హైదరాబాద్,సెప్టెంబర్ 11 (సందేశం టైమ్స్): గోవాలోని అంజునాలో భూ కబ్జా కేసు దర్యాప్తులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)-పణజీ జోనల్ కార్యాలయ అధికారులు వరుసగా రెండు రోజులపాటు హైదరాబాద్‌లో సోదాలు నిర్వహించారు. గోవాతో పాటు, హైదరాబాద్‌లోని 13 ప్రాంతాల్లో ఈడీ ప్రత్యేక బృందాలు ఈ సోదాలు జరిపాయి. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న యశ్వంత్ సావంత్‌తో పాటు మరికొందరి ఇళ్లు, కార్యాలయాల్లో జరిగిన సోదాల్లో రూ.72 లక్షల నగదు, ఏడు వాహనాలు, కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. గోవాలోని కమ్యూనిదాడే భూముల కబ్జాకు సంబంధించి నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ కేసు నమోదు చేసి దర్యాప్తును కొనసాగిస్తోంది.

# యువతిపై హత్యాచారం.. దోషికి 20 ఏళ్ల జైలు



**రూ.1.50 లక్షల జరిమానా.. సిద్దిపేట జిల్లా కోర్టు తీర్పు**

**బాలికపై అత్యాచారం కేసులో దోషికి 20 ఏళ్ల జైలు**

**సంగారెడ్డి జిల్లా పోక్సో కోర్టు తీర్పు**

కోహెడ, సంగారెడ్డి క్రైంసెప్టెంబర్ 11 (సందేశం టైమ్స్): యువతిపై అత్యాచారం, హత్య కేసులో నిందితుడికి సిద్దిపేట జిల్లా కోర్టు 20 ఏళ్ల కఠిన కారాగార జైలు శిక్ష, రూ.1.5 లక్షల జరిమానా విధించింది. సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని ఓ గ్రామానికి చెందిన 21 ఏళ్ల యువతిని అత్యాచారం, హత్య చేసిన కేసులో కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట్‌కు చెందిన పింగళి నరేందర్ రెడ్డి (44) నిందితుడు. నేరం చేసినట్లు నిందితుడు ఒప్పుకోవడంతో పోలీసులు అతడిని మొదట జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపించారు. తర్వాత దర్యాప్తు పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఇరువర్గాల మధ్య 2013 నుంచి వాదనలు కొనసాగుతుండగా, దాదాపు 13 ఏళ్ల తర్వాత సిద్దిపేట మొదటి అడిషనల్ జిల్లా సెషన్స్ కోర్టు తుది తీర్పు వెల్లడించింది. మరో కేసులో బాలికపై అత్యాచార నేరం రుజువు కావడంతో దోషికి సంగారెడ్డి జిల్లా పోక్సో కోర్టు 20 ఏళ్ల జైలు శిక్ష విధించింది. ఝార?ండ్‌కు చెందిన కడంబాల జ్ఞానేశ్వర్ అలియాస్ దుర్గాప్రసాద్ (20) జిన్నారం మండలం బొల్లారంలో నివాసముంటూ 2019 మే 3న ఓ ఆరేళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. నేరం రుజువు కావడంతో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు పది వేల రూపాయల జరిమానా విధిస్తూ న్యాయాధికారి జయంతి బుధవారం తీర్పునిచ్చారు.

# తలపై కుక్కర్‌తో మోది.. కట్టేసి గొంతు కోసి..



కేపీ హెచ్‌బీ కాలనీ/హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 11 (సందేశం టైమ్స్): అపార్ట్‌మెంట్లోని వేర్వేరు ఫ్లాట్లలో పనివాళ్లు.. ఓ ఇంట్లో డబ్బు, నగలపై కన్నేశారు.. ఇంట్లోని మహిళ తలపై కుక్కర్‌తో మోది.. కాళ్లు, చేతులు కట్టేసి గొంతు కోసి దారుణంగా హత్య చేశారు. తర్వాత డబ్బు, నగలతో పారిపోయారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోని స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీ పవర్ వన్ 13వ అంతస్తులో సాయంత్రం ఈ ఘటన జరిగింది. సనత్‌నగర్‌లో స్టీల్ దుకాణం నిర్వహించే వ్యాపారవేత్త రాకేశ్ అగర్వాల్ భార్య రేణు అగర్వాల్(50), కుమారుడు శుభంతో కలిసి ఎనిమిదేళ్లుగా స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీలో ఉంటున్నారు. వారి ఇంట్లో ఝార?ండ్‌కు చెందిన హర్ష పది రోజుల క్రితమే పనికి కుదిరాడు. ఆపై అంతస్తులోని మరొకరి ఇంట్లో రోషన్ కొన్నాళ్లుగా పనిచేస్తున్నాడు. పనిచేస్తున్న ఇళ్లలోనే వారు నివాసం ఉంటున్నారు. సాయంత్రం 5 గంటల సమయంలో రాకేశ్ ఎన్నిసార్లు ఫోన్ చేసినా భార్య లిఫ్ట్ చేయలేదు. దీంతో ఇంటికి వచ్చిన ఆయన ప్లంబర్ సాయంతో ఫ్లాట్ వెనుకవైపు ఉన్న తలుపు లోపలికి వెళ్లారు. రేణు రక్తపు మడుగులో పడి ఉండడం చూసి హతాశుడయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. పనివాళ్లు ఇద్దరూ కనబడకపోవడం, హంతకులు పెద్ద బ్యాగుతో ద్విచక్రవాహనంపై గేటెడ్ కమ్యూనిటీ నుంచి బయటికి వెళ్లినట్లు సీసీ కెమెరాల్లో రికార్డు అవడంతో హర్ష, రోషన్ ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఘటనా స్థలంలో ఆధారాలను బట్టి ప్లాన్ ప్రకారమే హత్య చేసి ఉంటారని.. ప్రెషర్ కుక్కర్‌తో తలపై బాది, కాళ్లు, చేతులు కట్టేసి, కూరగాయల కత్తులతో గొంతు కోసి చంపారని గుర్తించారు. హత్య తర్వాత నిందితులు స్నానం చేసి దుస్తులు మార్చుకున్నట్లు ప్రాథమిక అంచనాకు వచ్చారు. వెంటనే ఐదు బృందాలతో గాలింపు చేపట్టారు. ఇళ్లలో పనిచేసేందుకు మనుషులను సరఫరా చేసే ఏజెంట్ నుంచి సమాచారం సేకరించారు. రాత్రి నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. కానీ అధికారికంగా ధ్రువీకరించలేదు. కాగా, ఝార?ండ్ నుండి పనికి వచ్చిన రోషన్, హర్ష హత్య చేసినట్టు భావిస్తున్నామని.. వారు ఇళ్లలో పనికి ఎలా కుదిరారు? ఎవరి ద్వారా వచ్చారనే వివరాలు సేకరిస్తున్నామని డీసీపీ సురేశ్‌కుమార్ తెలిపారు.

# బ్యాట్ కోసమే వెళ్లా.. అడ్డుకోవడంతో హత్య

హైదరాబాద్‌సిటీ/సైదాబాదసెప్టెంబర్ 11 (సందేశం టైమ్స్):రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 12 ఏళ్ల బాలిక సహస్ర హత్య కేసులో నిందితుడైన మైనర్‌ను పోలీసులు జువైనల్ హోంకు వెళ్లి విచారణ చేశారు. పోలీసులు పిటిషన్ దాఖలు చేయడంతో కోర్టు ఒక రోజు కస్టడీకి అనుమతిస్తూ.. జువైనల్ హోంకే వెళ్లి విచారించాలని ఆదేశించింది. దాంతో కూకట్‌పల్లి ఏసీపీ, ఇన్‌స్పెక్టర్లు ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులు, బాలుడి తల్లితో కలిసి సైదాబాద్‌లోని జువైనల్ హోంకు వెళ్లారు. అక్కడే కస్టడీలోకి తీసుకుని ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విచారించారు. తల్లిని వేరే గదిలో ఉంచి విచారించినట్లు తెలిసింది. క్రికెట్ బ్యాట్ దొంగతనం చేయడానికే



సహస్ర వాళ్లింటికి వెళ్లానని, ఇంట్లో ఎవరూ ఉండరని భావించి కత్తితో తాళం తీయాలనుకున్నానని పోలీసుల విచారణలో చెప్పాడని తెలిసింది. కానీ సహస్ర ఒంటరిగా ఉండడం, తనను అడ్డుకుని.. ఆమె తండ్రికి చెప్తానని బెదిరించడంతో ఆవేశానికి లోనై కత్తితో పొడిచానని చెప్పాడని సమాచారం.



# క్రీడావార్తలు



## జాతీయ తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో
# తెలంగాణ యువకుడు దేవరపల్లి శివ కాంస్య పతకం



దేవరపల్లి శివ

హైదరాబాద్: 8వ ఓపెన్ నేషనల్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ – 2025 లో తెలంగాణకు చెందిన దేవరపల్లి శివ కాంస్య పతకాన్ని సాధించారు. జూన్ 25 నుండి 27 వరకు గచ్చిబౌలి లోని జీఎంసీ బలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ పోటీలలో, సీనియర్ మేల్ అండర్ 74 కిలోల విభాగంలో ఆయన కాంస్య పతకం గెలుచుకు న్నారు. తైక్వాండోఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు. తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ తరఫున ప్రాతి నిధ్యం వహించిన శివ క్రీడాస్ఫూర్తితో పోరాడి కాంస్య పతకాన్ని సాధించడం గర్వ కారణమని నిర్వా హకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ ఇషార్కే గణేష్, జనరల్ సెక్రటరీ ఆర్.డి. మంగు ఎష్కర్, తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు డి. సతీష్ గౌడ్, జనరల్ సెక్రటరీ ఎ. ప్రవీణ్ కుమార్ , కోచ్ శెట్టి వెంకటేష్ , మేనేజర్ కే. అమృత తదితరులు పాల్గొన్నారు



తైక్వాండో కోచ్ వెంకటేష్ , కాంస్య పతకం గెలుచుకున్న దేవరపల్లి శివ

## బుమ్రా సూపర్ యార్కర్.. యూఏఈ బ్యాటర్ ఎలా షాకయ్యాడో చూడండి..




అనుకున్నట్టుగానే టీమిండియా ఆసియా కప్ లో తన ప్రతాపం చూపించింది. అటు బౌలింగ్‌లోనూ, ఇటు బ్యాటింగ్‌లోనూ ఆధిపత్యం ప్రదర్శించి సత్తా చాటింది. యూఏఈ నిర్దేశించిన లక్ష్యాన్ని ఐదు ఓవర్ల లోపే ఛేదించింది. ఇంగ్లండ్ పర్యటనలో పూర్తి మ్యాచ్‌లు ఆడలేకపోయిన జస్ప్రీత్ బుమ్రా ఆసియా కప్‌లో అదరగొట్టాడు. తన వేగవంతమైన యార్కర్లతో యూఏఈ బ్యాటర్లను బెంబేలెత్తించాడు

ఆసియా కప్ 2025లో భాగంగా భారత జట్టు తమ తొలి మ్యాచ్‌లో సెప్టెంబర్ 10 బుధవారం దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో యూఏఈతో తలపడింది. బుమ్రా తొలి 10 బంతుల్లోనే టీం ఇండియా తరపున తొలి వికెట్ తీసుకున్నాడు. అద్భుతమైన యార్కర్‌తో బోణీ చేశాడు . బుమ్రా వేసిన యార్కర్‌కు యూఏఈ ఓపెనర్ అలీషాన్ షరాఫు షాకయ్యాడు. అతడు బ్యాట్ పెట్టే లోపు ఆఫ్ వికెట్ పడిపోయింది. 2024 టీ20 ప్రపంచ కప్ ఫైనల్ తర్వాత బుమ్రా టీమిండియా తరపున ఆడిన తొలి అంతర్జాతీయ టీ–20 మ్యాచ్ ఇదే. కాగా, బుధఎరం యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా తొమ్మిది వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ టోర్నీలో భాగంగా తమ తర్వాతి మ్యాచ్‌ను పాకిస్థాన్‌తో ఆదివారం ఆడబోతోంది. ఈ మ్యాచ్‌పై ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రీడాభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఈ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లు హాట్‌కేక్‌ల్లా అమ్ముడుపోయాయి.

## అనసీడెడ్ చేతిలో



హాంకాంగ్: రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పీవీ సింధుకు హాంకాంగ్ ఓపెన్‌లో చుక్కెదురైంది. ఈ భారత స్టార్ అనూహ్యంగా ఆదిలోనే అన్‌సీడెడ్ చేతిలో పరాజయం పాలై నిరాశపరచింది. డెన్మార్క్‌కు చెందిన క్రిస్టోఫర్సెన్ 15–21, 21–16, 21–19తో సింధుకు షాకిచ్చి ప్రీక్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ 22–20, 16–21, 21–15తో తైపీ ఆటగాడు వాంగ్ జూ వీపై, ప్రణయ్ 21–17, 21–14తో చైనా షట్లర్ లూ గువాంగ జూపై, ఆయుష్ శెట్టి 15–21, 21–19, 21–13తో సూ లి యాంగ్ (తైపీ)పై, కిరణ్ జార్జ్ 21–16, 21–11తో జియా హెంగ్ జాసన్ తె (సింగపూర్)పై గెలిచి ప్రీక్వార్టర్స్‌లో అడుగుపెట్టారు. మహిళల డబుల్స్‌లో రీతుపర్ణ పండా/శ్వేతపర్ణ పండా జోడీ 21–17, 21–9తో స్థానిక జంట వానెస్సా పాంగ్/సమ్ యూ వాంగ్‌పై గెలిచి ప్రీక్వార్టర్స్‌లో ప్రవేశించింది. సింగిల్స్‌లో రక్షిత రామరాజు, అనుపమ ఉపాధ్యాయ, మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీషా/ధ్రువ్ కపిల, రుత్వికా శివాని/రోహన్ కపూర్ ద్వయం జోడీలు ప్రత్యర్థుల చేతిలో ఓటమిపాలై టోర్నీ నుంచి నిష్క్రమించారు.

## అమ్మాయిలు అదే జోరు



హాంగ్జౌ (చైనా): మహిళల ఆసియా కప్ టోర్నమెంట్‌లో భారత హాకీ జట్టు జోరు కొనసాగుతోంది. టోర్నీలో ఒక్క ఓటమి కూడా కూడా లేకుండా గ్రూప్ దశను టాపర్‌గా ముగించిన మన అమ్మాయిల బృందం.. సూపర్–4లోనూ అంతేదీటుగా విజృంభిస్తోంది. బుధవారం జరిగిన సూపర్–4 తొలి పోరులో భారత్ 4–2తో కొరియాను చిత్తు చేసింది. భారత జట్టులో వైష్ణవి (2వ), సంగీతా కుమారి (33వ), లాల్‌రెమ్సియామి (40వ), రుతుజ (59వ) తలో గోల్ సాధించారు. కొరియా తరఫున యుజిన్ కిమ్ (33వ, 53వ) రెండు గోల్స్ చేసింది. భారత్ తమ రెండో మ్యాచ్‌ను గురువారం చైనాతో ఆడనుంది. నాలుగు జట్లు తలపడే సూపర్–4లో తొలి రెండుస్థానాల్లో నిలిచిన జట్లు ఫైనల్ చేరతాయి.

## టైటాన్స్ హ్యాట్రిక్

ప్రొ కబడ్డీ లీగ్ విశాఖపట్నం అంచెను తెలుగు టైటాన్స్ హ్యాట్రిక్ విజయంతో ముగించింది. బుధవారం ఇక్కడ జరిగిన మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ 45–37 స్కోరుతో యు ముంబాను చిత్తుచేసింది. టైటాన్స్ రైడర్లు, డిఫెండర్లు అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించి ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. తొలి భాగంలో టైటాన్స్‌ను ముంబా ఆటగాళ్లు నిలువరించలేకపోయారు. దీంతో ప్రథమార్ధం 27–11తో ముగిసింది.



ద్వితీయార్ధంలో తెలుగు టైటాన్స్ ఆటగాళ్లు అదే జోరు కొనసాగించి మరోసారి యు ముంబాను ఆలౌట్ చేసి సురక్షితమైన ఆధిక్యాన్ని సాధించారు.

## 27 బంతుల్లోనే ఆసియా కప్

దుబాయ్: డిఫెండింగ్ చాంప్‌గా బరిలోకి దిగిన టీమిండియా.. ఆసియా కప్‌లో ఘనంగా బోణీ చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' కుల్దీప్ యాదవ్ (4/7), శివం దూబే (3/4) తిప్పేయడంతో.. గ్రూప్–ఎలో బుధవారం ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో భారత్ 9 వికెట్ల తేడాతో యూఏఈని చిత్తు చేసింది. 79 బంతుల్లోనే ప్రత్యర్థిని ఆలౌట్ చేసిన టీమిండియా.. కేవలం 27 బంతుల్లోనే లక్ష్యాన్ని ఊదేసింది. దీంతో మొత్తం 106 బంతుల్లోనే మ్యాచ్ ముగిసింది. తొలుత బ్యాటింగ్ చేసిన యూఏఈ 13.1 ఓవర్లలో 57 పరుగులకే కుప్పకూలింది. అలీషాన్ షరాఫు (22), మహ్మద్ వసీం (19) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. శివం దూబే మూడు వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో భారత్ 4.3 ఓవర్లలో 60/1 స్కోరు చేసి గెలిచింది. అభిషేక్ శర్మ (30), శుభ్‌మన్ గిల్ (20 నాటౌట్) రాణించారు.



# బిజినెస్



## ఐటీఆర్ ఫైలింగ్ గడువు సమీపిస్తోంది.. ఇప్పటివరకు ఎంతమంది ఫైల్ చేశారంటే




%ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ (%ఌ=%) ఫైలింగ్ గడువు సమీపిస్తోంది. అయినా కూడా లక్షలాది మంది పన్ను చెల్లింపుదారులు ఇప్పటికీ తమ రిటర్న్‌లను సమర్పించలేదు. ఇంకా టైమ్ ఉంది, గడువు పొడిగించొచ్చనే ఆశలతో ఉన్నారు. కానీ పొడిగింపు గురించి ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఫైనాన్షియల్ ఇయర్ 2024-25కి సంబంధించిన ఐటీఆర్‌లను సెప్టెంబర్ 15, 2025లోపు ఫైల్ చేయాల్సిసమయం తక్కువగా ఉంది. చివరి నిమిషంలో తొందరపాటు, సైట్‌లో ట్రాఫిక్, టెక్నికల్ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఆలస్యం చేయకుండా, వెంటనే ఐటీఆర్ ఫైలింగ్ ప్రారంభించండి. ఇది మీ పర్సనల్ ఫైనాన్స్ డిసిప్లిన్‌కు మాత్రమే కాదు. వడ్డీలు, జరిమానాల నుంచి తప్పించుకోవడానికీ ఉపయోగపడుతుంది. మొదట ఈ గడువు జూలై 31గా ఉండగా, మే నెలలో ప్రభుత్వం దీన్ని పొడిగించింది. కారణం? కొత్త ఐటీఆర్ ఫారమ్‌లు, టెక్నికల్ సిస్టమ్ అప్‌డేట్స్ ఆలస్యం. కానీ ఇప్పుడు ఈ గడువుకు కేవలం 4 రోజులు మాత్రమే మిగిలి ఉంది.ఎందుకు ఇంకా ఫైల్ చేయలేదు?పోర్టల్ సమస్యలు: ఐటీఆర్ వెబ్‌సైట్‌లో టెక్నికల్ గ్లిచెస్‌రిఫండ్ ఆలస్యం: రిటర్న్స్ ప్రాసెసింగ్, రిఫండ్‌లలో జాప్యం సమయం లేకపోవడం: చార్టెడ్ అకౌంటెంట్స్ వద్ద పని ఒత్తిడి, సమయం కొరత ఈ సమస్యల వల్ల చాలామంది గడువు మరింత పొడిగించాలని కోరుతున్నారు ఇప్పటివరకు ఎంతమంది ఫైల్ చేశారు?ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్(తాజా డేటా (సెప్టెంబర్ 10, 2025 వరకు) ప్రకారం 5 కోట్లకు పైగా రిటర్న్స్ ఫైల్ అయ్యాయి. వీటిలో 4.63 కోట్లు ఈ-వెరిఫై కాగా, 3.35 కోట్లు ప్రాసెస్ అయ్యాయి. కానీ లక్ష్యం? 8 కోట్లు. దీని కోసం రోజుకు 54 లక్షల రిటర్న్స్ ఫైల్ కావాలి. కానీ సెప్టెంబర్ 10న కేవలం 16 లక్షలు మాత్రమే ఫైల్ అయ్యాయి. ఈ అంచనా ప్రకారం చూస్తే మాత్రం లక్ష్యాన్ని చేరుకోవడం కష్టమని చెప్పవచ్చు.

## మరింత పెరిగిన బంగారం ధర.. ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..




బంగారం కొనాలనుకునే వారికి షాక్. బంగారం ధర రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (సెప్టెంబర్ 11న) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 10, 520కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 01, 310కి చేరింది ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 10, 670కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 01, 460కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 10, 520కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1, 01, 310కి చేరింది . వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే కేజీకి వంద రూపాయల మేర తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం

## ఈ ఏడాది వృద్ధి 6.9 శాతం

న్యూఢిల్లీ: అంతర్జాతీయ పరపతి రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ రేటింగ్స్ ఈ ఆర్థిక సంవత్సరానికి భారత జీడీపీ వృద్ధిరేటు అంచనాను గతంలో ప్రకటించిన 6.5 శాతం నుంచి 6.9 శాతానికి పెంచింది. ఈ జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో బలమైన వృద్ధి నమోదవడంతో పాటు దేశీయంగా వినియోగం భారీగా పుంజుకోనుండటం ఇందుకు కారణంగా పేర్కొంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, ట్రంప్ సుంకాల నేపథ్యంలో పలు క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీలు, బహుళజాతి ఆర్థిక సంస్థలు 2025-26 ఆర్థిక సంవత్సరానికి భారత వృద్ధి అంచనాలను తగ్గిస్తూ వచ్చాయి. ఇలాంటి ఆర్థిక అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలోనూ వృద్ధి అంచనాలను పెంచిన తొలి అంతర్జాతీయ ఏజెన్సీ ఫిచ్. పైగా అన్ని ఏజెన్సీల్లోకెల్లా అత్యధిక వృద్ధిని అంచనా వేసింది కూడా ఇదే. దేశీయంగా వినియోగం భారీగా పెరగడంతో పాటు ట్రంప్ సుంకాల ప్రభావం నుంచి బయటపడేందుకు జీఎస్టీ రేట్ల తగ్గింపు దోహదపడగలదని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నెలకుగాను ఫిచ్ విడుదల చేసిన గ్లోబల్ ఎకనామిక్ ఔట్‌లుక్ నివేదికలోని మరిన్ని విషయాలు..ఈ ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి 6.7 శాతం వృద్ధిని అంచనా వేయగా.. 7.8 శాతానికి పెరిగింది. ఈ నేపథ్యంలో పూర్తి




ఆర్థిక సంవత్సరానికి వృద్ధి అంచనాను గతంలో ప్రకటించిన 6.5 శాతం నుంచి 6.9 శాతానికి పెంచుతున్నట్టు తెలిపింది.గడిచిన కొన్ని నెలల్లో అమెరికా-భారత్ మధ్య వాణిజ్య అనిశ్చితి పెరిగింది. భారత్‌పై తొలుత 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్.. ఆగస్టు 27 నుంచి 50 శాతానికి పెంచారు. భవిష్యత్‌లో ఈ సుంకం మళ్లీ దిగిరావచ్చని భావిస్తున్నాం. కానీ, అమెరికాతో వాణిజ్య సంబంధాలపై నెలకొన్న అనిశ్చితి వ్యాపార సెంటిమెంట్, పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం చూపనుంది.ఈనెల 22 నుంచి అమల్లోకి రానున్న జీఎస్టీ రేట్ల తగ్గింపు ఈ ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంతో పాటు వచ్చే ఆర్థిక సంవత్సరంలో వినియోగం పెరిగేందుకు దోహదపడనుంది. దేశీయ డిమాండే వృద్ధికి ప్రధాన చోదకం. బలమైన గృహ ఆదాయం వినియోగానికి, సులభమైన ఆర్థిక పరిస్థితులు పెట్టుబడులకు ఊతమివ్వనున్నాయి.

## మస్క్‌ను వెనక్కి నెట్టిన ల్యారీ ఎల్లిసన్

న్యూయార్క్: అమెరికన్ టెక్నాలజీ కంపెనీ ఒరాకిల్ సహ-వ్యవస్థాపకుడు ల్యారీ ఎల్లిసన్ ప్రపంచ ధనవంతుల జాబితాలో టెస్లా సారథి ఎలాన్ మస్క్‌ను వెనక్కి నెట్టి అగ్రస్థానానికి ఎగబాకారు. ఫోర్బ్స్ రియ ల్ టైం బిలియనీర్స్ లిస్ట్ ప్రకారం.. 81 ఏళ్ల ఎల్లిసన్ వ్యక్తిగత సంపద బుధవారం ఏకంగా 10,100 కోట్ల డాలర్లు (సుమారు రూ.8.89 లక్షల కోట్లు) పెరిగి మొత్తం రూ.39,570 కోట్ల డాలర్లకు (రూ.34.82 లక్షల కోట్లు) చేరుకుంది. ఒరాకిల్ షేరు ఒక్కరోజే ఏకంగా 41 శాతం పెరగడం ఇందుకు దోహదపడింది. 1992 తర్వాత ఒక్క రోజులో కంపెనీ షేరు ఇంత భారీగా పెరగడం ఇదే ప్రథమం. దాంతో ఒరాకిల్ మార్కె ట్ విలువ 29,900 కోట్ల డాలర్ల మేర పెరిగి లక్ష కోట్ల డాలర్లకు చేరువైంది. ప్రస్తుతం సంస్థ లో ఎల్లిసన్



41 శాతం వాటా కలిగి ఉన్నారు. ఒరాకిల్ త్రైమాసిక పనితీరు మార్కెట్ అంచనాలను మించడంతోపాటు క్లౌడ్ వ్యాపారం భవిష్యత్‌పై అత్యంత ఆశావహ అంచనాలను విడుదల చేయడం కంపెనీ షేర్లు భారీగా ర్యాలీ తీశాయి. కాగా, ప్రపంచ కుబేరుల జాబితాలో 300 రోజులుగా అగ్రస్థానంలో కొనసాగుతూ వచ్చిన మస్క్ రెండో స్థానానికి జారుకున్నారు. ప్రస్తుతం ఆయన సంపద 38,500 కోట్ల డాలర్లకు (రూ.33.88 లక్షల కోట్లు) పరిమితమైంది.

## ఫ్లాట్‌గా కదలాడుతున్న స్టాక్ మార్కెట్లు.. ఈ రోజు టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే..

గత మూడు రోజులుగా వరుస లాభాలు అందుకుంటున్న దేశీయ సూచీలు గురువారం కాస్త నెమ్మదించాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను ప్రకటించనుండడంతో పాటు, శుక్రవారం దేశీయ ద్రవ్యోల్బణ గణాంకాలు విడుదల కాబోతుండడంతో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు కూడా దేశీయ సూచీలను కాస్త వెనక్కి లాగుతున్నాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభా నష్టాలతో దోబూచులాడుతున్నాయి బుధవారం ముగింపు (81, 425)తో పోల్చుకుంటే




గురువారం ఉదయం దాదాపు 200 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత తేరుకుంది. ఒక దశలో 160 పాయింట్లు లాభపడింది. ప్రస్తుతం ఫ్లాట్‌గా ట్రేడ్ అవుతోంది. ఉదయం 10:10 గంటల సమయంలో సెన్సెక్స్ 6 పాయింట్ల స్వల్ప లాభంతో 81, 431 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 2 పాయింట్ల లాభంతో 24, 975 వద్ద కొనసాగుతోంది%సెన్సెక్స్‌లో బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్, పీఎన్‌బీ, ఎన్‌హెచ్‌పీసీ షేర్లు లాభాల్లో ఉన్నాయి సోనా బీఎల్‌డబ్ల్యూ, ఇన్ఫో ఎడ్జ్, ఎంఫసిస్, గ్లెన్‌మార్క్, టాటా ఎలాక్సీ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 10 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 8 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది.

## మూడో రోజూ లాభాల్లో సెన్సెక్స్




ముంబై: స్టాక్ మార్కెట్‌లో అప్‌ట్రెండ్ బుధవారం నాడు కూడా కొనసాగింది. సెన్సెక్స్ 323.83 పాయింట్ల లాభంతో 81,425.15 వద్ద ముగియగా నిఫ్టీ 104.5 పాయింట్ల లాభంతో 24,973.10 వద్ద ముగిసింది. సెన్సెక్స్ లాభాలతో ముగియడం వరుసగా ఇది మూడో రోజు కాగా నిఫ్టీకి ఆరో రోజు. భారత-అమెరికా వాణిజ్య చర్చలు త్వరలోనే ఒక కొలిక్కి వచ్చే రావచ్చునన్న ఆశలు, జీఎసటీ రేట్ల సవరణతో ఈ ఆర్థిక సంవత్సరం రెండో అర్థ భాగంలో కంపెనీల ఆదాయాలు బాగా పుంజుకుంటాయన్నఅంచనాలు, ఎఫ్‌పీఐల కొనుగోళ్లు కూడా ఇందుకు తోడయ్యాయి. %బుధవారం ప్రారంభమైన అర్బన్ కంపెనీ ఐపీఓకు మదుపరులు బ్రహ్మర?ధం పట్టారు. సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమైన కొద్ది సేపటికే ఇష్యూ మొత్తం సబ్‌స్క్రైబ్ అయింది. తొలి రోజు ముగిసే సరికి 3.13 రెట్లు సబ్‌స్క్రైబ్ అయినట్టు సమాచారం.ఎంఎఫ్ లావాదేవీల్లో ఎన్ఎసఈ రికార్డు: మ్యూచువల్ ఫండ్ లావాదేవీల్లో 'ఎన్ఎసఈ ఎంఎఫ్ ఇన్వెస్ట్ ప్లాట్‌ఫాం' రికార్డు సృష్టించింది. బుధవారం ఈ వేదికపై రికార్డు స్థాయిలో 15 లక్షలకుపైగా లావాదేవీలు నమోదైనట్టు ఎన్ఎసఈ తెలిపింది.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006